ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు

పుడమి తల్లిపై పులకరించిన పున్నమి వెన్నెల
వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క
డోలు వాయిద్యాలు, మేళతాళాలు, తుపాకీ కాల్పుల నడుమ గుట్ట నుండి గద్దెకు
భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
ప్రభుత్వం తరుపున మొక్కులు సమర్పించిన మంత్రులు, కలెక్టర్ త్రిపాఠి
నేడు మొక్కులు చెల్లించనున్న భక్తులు

మేడారం, ప్రభాతవార్త :
కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలను తీర్చే సమ్మక్క తల్లి ఆదిపరాశక్తి అవతరించింది. రెండు రోజులుగా ఎప్పుడా అని భక్తులు ఎదురుచూస్తున్నారు. బుధవారం రోజున సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నలు గద్దెలకు చేరారు. సమ్మక్కను గురువారం రాత్రి తరలించుటకు చిలకలగుట్టకు పూజారులు చేరారు. ఊరిలోని సమ్మక్క గుడికి అడేరాలు (దేవుని కండలు)లతో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడబిడ్డలు, ముత్తైదువులు నూతన వస్త్రసాలను ఆడబిడ్డకు సమర్పించి పూజార్లతో పాటు డోలు వాయిద్యాలతో గుడికి పయనమయ్యారు. సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి డోలు వాయిద్యాలతో ఊరిలోని గుడికి వెళ్ళారు. సమ్మక్కదేవత ఆగమనానికి ముందుగా దేవుని కుండలను గుడిలో ఉంచి దూప, దీప నైవేధ్యం చేశారు. ఆ తరువాత గద్దెలకు చేరుకుని పసుపు, కుంకుమలు పెట్టి మొక్కులు సమర్పించారు. దేవుని కుండలను ఊరేగింపుగా తీసుకుని వెళ్తున్న తరుణంలో పూజార్ల ఇండ్లలోని ముత్తైధువులు, ఆడబిడ్డలు, నీళ్ళారపోసి దీవెనలు అందుకున్నారు.

# వనం నుండి జనంలోకి

## గద్దెలపై కొలువుదీరిన వనదేవతలు



2 లో..

16వ పేజీలో...



# రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి


- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 – ప్రభాతవార్త:
బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ప్రియాంక ఆల తెలిపారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో రుణ లక్ష్యాల పురోగతిపై జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు.

# భద్రగిరి.. భద్రమా..!

- కరకట్ట పనులు ప్రారంభం
- 700 మీటర్ల పొడువునా కరకట్ట
- జులై నాటికి పూర్తయ్యే చాన్స్
- పుణ్యక్షేత్రం ఇక సేఫేనా ?
- ఇతర ప్రాంతాల సంగతి ఏంటి ?

భద్రాచలం, ప్రభాతవార్త :
ఎట్టకేలకు భద్రాచలం పుణ్యక్షేత్రానికి కరకట్ట మంజూరు అయ్యింది. పట్టణంలోని కూనవరం రోడ్డులో అసంపూర్తిగా మిగిలి ఉన్న కరకట్టను పూర్తి చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి రూ.38 కోట్ల అంచనాతో కరకట్ట నిర్మాణంకు ఎన్నికల ముందు నాటి జిల్లా ఇంచార్జ్ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ హుటాహుటిన శంకుస్థాపన గావించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రస్తుతం



2వ పేజీలో...



# వనం నుండి జనంలోకి

**(మొదటి పేజీ తరువాయి..)**

**-చిలకలగుట్టకు వెళ్ళిన పోలీసు రోప్‌పార్టీ బలగాలు**

సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు రోప్ పార్టీ పోలీసులు, అభ్యుదయ సంఘం సభ్యులు తుడుందెబ్బ నాయకులు, పూజార్లు, గద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత చిలకలగుట్టకు చేరారు. బందోబస్తు కోసం జిల్లా ఎస్పీసన ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలను మొహరించారు. హైమస్ లైట్ల నడుమ ప్రభుత్వం తరుపున అదికారికంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటిడిఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మరికొందరు అదికారులు మంత్రి సీతక్క గుట్టకు చేరుకున్నారు. భారీ ఎత్తున బలగాలు మొహరించడంతో భక్తులు దగ్గరికి రాకుండా నిరోధించగలిగారు. గుట్ట నుండి సమ్మక్క కిందకు రావడానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న భక్తులంతా పొలాలో నుండి చిలకలగుట్టకు చేరేందుకు ప్రయత్నించారు. లక్షలాది మంది భక్తులు చిలకలగుట్టకు చేరుకుంటే దేవత ఆగమనానికి కష్టంగా మారుతుంది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తును చేపట్టారు.

**-వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క**

కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలు తీర్చే ఆదిపరాశక్తి అయిన సమ్మక్క తల్లి చిలకలగుట్టలో కొలువు దీని ఉంది. గురువారం రాత్రి అడవి నుండి ప్రభుత్వ లాంఛనాలతో గద్దెలకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు సమ్మక్క తల్లి రాకతో తనివితీరా మొక్కులను సమర్పించుకున్నారు. చిలకలగుట్ట నుండి మొదలుకొని గద్దెల వరకు కూడా రోడ్లన్ని భక్తులతో నిండిపోయాయి. ఇసుక పోస్తే రాలని విధంగా భక్తజనుల రాకతో అతలా కుతలం అయిపోయింది

**-నేడు ముక్కోటి భక్తులు తల్లులకు మొక్కులు**

సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలకు చేరిన మరుసటి రోజే శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన కోట్లాది మంది భక్తులు మొక్కులను సమర్పించుకుని తనివితీరా పూజలు చేస్తారు. వెళ్ళొస్తాం అమ్మ .. మమ్మల్ని దీవించవమ్మ .. చల్లంగా ఉన్నట్లయితే మళ్ళొచ్చే జాతరకు గద్దెలకు చేరుకుంటామని మొక్కులు ఇచ్చి పిల్లా పాపలతో మూట ముల్లె సర్దుకొని శుక్రవారం సాయంత్రం గమ్యస్థానాలకు చేరుకుంటారు.





# భద్రగిరి ... భద్రమా..!

**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాచలం వద్ద కరకట్ట పనులు వారం రోజులు క్రితం నుండి ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం 700ల మీటర్ల పొడువునా పొదల్లు తీసి వేసే పనులు చేపట్టారు. ఆయా ప్రాంతంలో మట్టి శాంపిల్స్‌ను సేకరించారు. దీనిని హైద్రాబాద్ ల్యాబ్‌కు తరలించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. తదుపరి రిపోర్టులు వచ్చిన అనంతరం యుద్దప్రాతిపదికన కరకట్ట ఇతరాత్ర పను లను నిర్వహించనున్నారు. 12 మీటర్ల ఎత్తులో 700ల మీటర్ల పొడువునా రూ.38 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కరకట్ట పనులు జూలై నెల వరకు పూర్తి చేయాలన్న ఆలోచనలో సంబంధిత శాఖ అధికారులు ఉన్నా రు. ఇందుకు సంబంధించి కసరత్తులు నిర్వహిస్తున్నారు. ఈ కరకట్ట నిర్మా ణానికి సంబంధించిన టెండర్‌ను వరంగల్ జిల్లాకు చెందిన ఓ గుత్తేదారుడు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు తెలుపుతున్నట్లు జూలై నెల నాటికి ఈ కరకట్ట పనులు పూర్తి అయితే భద్రాచలం పట్టణానికి కాస్త వరద ముప్పు తగ్గే అవకాశం ఉంది. ప్రతి ఏటా జూలై ఆగష్టు నెల్లో భద్రాచ లంను వరదలు ముంచెత్తుతున్న విషయం విధితమే. కూనవరం రోడ్డులో గతంలో ఏర్పాటు చేసిన కరకట్ట పనులు అసంపూర్తిగా నిలవ డంతో చివరి ప్రాంతం నుండి గోదావరి పట్టణాన్ని చుట్టుముట్టి కూనవరం రోడ్డులో ఉన్న ఇండ్లన్ని జలమయం అవుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల కాలనీ వాసుల ఇక్కట్లు అంతా ఇంత కాదు. ప్రస్తుతం నిర్మించ బోనున్న కరకట్ట పనులు ఈ నెల ఆఖరి నుండి ఊపందుకునే అవ కాశాలు కనిపిస్తున్నాయి. అయితే భద్రాచలం - దుమ్ముగూడెం - చర్ల కర కట్ట నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరిగితే భద్రాచలం నియోజకవర్గం కాస్త అయి నా వరద ముంపు నుండి తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఆ దిశగా నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

**-పుణ్యక్షేత్రం ఇక సేఫేనా ?**

కూనవరం రోడ్డులో కరకట్ట నిర్మాణం ప్రారంభం అయిన నేపథ్యంలో స్థానికుల్లో ఒకింత ఆనందం వ్యక్తం అవుతుంది. 2022 సంవత్సరంలో భద్రాచలంలో 72.10 అడుగుల గోదావరి ప్రవహించడంతో పట్టణ ప్రజలు



తీవ్ర ఆందోళన చెందిన విషయం విదితమే. మరో అడుగు వస్తే పట్టణమే మునిగిపోయేదన్న భయాందోళనలు వ్యక్తం అయ్యాయి. ప్రస్తుతం పట్టణం చుట్టూ ఉన్న కరకట్ట ఎత్తును పెంచాలని స్థానికుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. కానీ కరకట్ట ఎత్తు విషయం పక్కన పెట్టి కూనవరం రోడ్డులో అయిన కరకట్ట పొడిగింపు జరుగుతుండడం కాస్త పుణ్యక్షేత్రానికి న్యాయం జరుగుతుందన్న ప్రచారం జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న స్లూయిస్‌లను పటిష్ట పరచాల్సి ఉంది. అంతేకాకుండా నూతనంగా నిర్మించనున్న ఇతర కరకట్టకు కూడా స్లూయిస్‌ల సంఖ్య పెంచాలని, వాటిని కూడా పటిష్టంగా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి ఏటా వరదల సమయంలో స్లూయిస్‌లు లీక్ కావడం, వరద నీరు పుణ్యక్షేత్రం వద్దకు ప్రవేశించడం కూడా సమీప ప్రాంత ప్రజలకు ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. కరకట్ట నిర్మాణం జరుగుతుండడంతో ఒకింత ఆనందం వ్యక్తం అవుతున్నా పోలవరం బ్యాక్ వాటర్ పుణ్యక్షేత్రంపై ఎటువంటి ప్రభావితం చూపుతుందోనన్న ఆందోళన మాత్రం స్థానికులను వీడలేదు. పూర్తి స్థాయిలో భద్రాచలం రక్షణకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూనుకోవాలని, దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంను వరద ముంపు నుండి రక్షించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. గోదావరి ముంపుపై గతంలోనే ప్రభుత్వం ఎక్స్‌పర్ట్ కమిటీని వేసింది. ఈ కమిటీ ఇప్పటికే దేశంలోని ఐదారు రాష్ట్రాలు తిరిగి వరద ప్రభావాన్ని అంచనా వేసినట్లు తెలిసింది. పెద్ద పెద్ద వాగులు జోలికి పోకుండా అవి గోదావరిలో కలిసేలా చర్యలు తీసుకునే విధంగా అధికారులు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. బాగా వరద ముంపు ఉన్న గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకే తరలించడం మేలు అన్న సమాలోచనలు చేస్తున్నట్లు వినికిడి.



# స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో వరల్డ్ థింకింగ్ డే

**- పాల్గొన్న జీఎం పర్సనల్ బసవయ్య**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:**

భావిభారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి సింగరేణి సంపూర్ణ సహకారం అందిస్తుందని, వరల్డ్ థింకింగ్ డే సందర్భంగా జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బడెన్‌పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని హెడ్ క్వార్టర్స్‌లో గురువారం వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరిం చారు. శాంతిర్యాలీని ప్రారంభించారు. పావెల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బడెన్ పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతీ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమాన్ని సింగరేణి సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఘనంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, విపత్తుల సమయంలో ధైర్యంగా ముందుకు వెళ్లి సేవ చేసే విధంగా విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అందుకే యువతను మరింతగా ప్రోత్సహిస్తు న్నామన్నారు. కులమతాలకు అతీతంగా సహజీవనాన్ని అలవరిచేదే స్కౌట్స అండ్ గైడ్స్ అని, మనకు వచ్చే మంచి ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే మానవజన్మకు సార్థకత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమ ంలో మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ శారద, డీవైపీఎం సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో దారుణం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

బుధవారం పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భయపడ్డ విద్యార్థిని ఇంటికి వెళ్లి ఈ విషయం తమ తల్లిదండ్రులకు చెప్పుకునే లోపుగానే మధ్యవర్తిగా తమ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు ఇంటికి వెళ్లగా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆమెను దుర్భాషలాడి అనంతరం స్కూల్ వద్దకు తమ బంధువులతో వెళ్లి సదరు ఉపాధ్యాయుడిపై దాడి చేసినట్లు సమాచారం. దీనిలో కొంతమంది వ్యక్తులు మధ్యవర్తులుగా ఉండి గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం చక్కబెట్టినట్లు తెలుస్తుంది. ఇంత జరిగిన విషయం తమ దృష్టికి రాలేదని అధికారులు చెప్పడం విడ్డూరం. విద్యా బుద్ధులు నేర్పించవలసిన గురువులు పసిపిల్లలపై ఇలాంటి అకృత్యా లకు పాల్పడడం హేయమైన చర్యగా భావించి సంబంధిత అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై ఎంఈఓని సంప్రదించగా తమ దృష్టికి ఇంకా విషయం తెలియదని విషయం తెలిసిన వెంటనే ఉపాధ్యాయుడుపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పీహెచ్‌సీ ఆకస్మికంగా సందర్శించిన పలువురు అధికారులు

**మునగాల ప్రభాతవార్త:**

గురువారం మునగాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, దీన్ దయాల్, తహసీల్దార్ వి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ: అయిదుగురికి గాయాలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామ సమీపంలోని మోర్లబండ వాగు వద్ద గురువారం ఎదురెదురుగా వేగంగా వస్తున్న రెండు కార్లు బలంగా డీకొనడంతో అయిదుగురికి తీవ్ర గాయాలైనాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి గ్రామ సమీపం లోని మోర్లబండ వాగు వద్ద ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ఖమ్మం వైపు నుంచి వస్తున్న కారు, కోదాడ వైపు నుంచి వస్తున్న మరొక కారు ఎదురెదురుగా వేగంగా వచ్చి బలంగా ఢీకోన్నాయి. ఈ ప్రమాదంలో ఖమ్మంకు చెందిన అయిదుగురికి తీవ్రంగా గాయాలైనాయి. రెండు కార్లు వేగంగా వచ్చి బలంగా ఢీకొనడంతో కార్లలోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. గాయాపడిన వారిని అంబులెన్స్ వాహనంలో



నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించి వైద్య చికిత్సలు జరిపారు. ఈ ప్రమాదం కారణంగా ప్రధాన రహదారి పై భారీ సంఖ్యలో వాహనాలు నిల్చి పోయాయి. నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని ప్రమాదంకు గురైన వాహనాలను తొలగించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## కాల్పులు నిరసిస్తూ బ్రాహ్మణపల్లి రైతులు



*బోనకల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

రైతులపై కాల్పులు నిరసిస్తూ బ్రాహ్మణపల్లి గ్రామ రైతులు గురువారం కొవ్వొత్తులతో జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హర్యానా, పంజాబ్ సరిహద్దులో ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం కాల్పులు జరపడం దారుణమని, శుభశరణ్ సింగ్ అనే యువ రైతు మృతి చెందాడని. మోడీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలు జరప లేదన్నారు. తక్షణమే మద్దతు ధర చట్టం చేసి ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ పోరాట అమర వీరుల స్థూపం వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రైతులు చావా వీరభద్రం, ఏలూరు రమేష్, జిలుగు వెంకటేశ్వరరావు, ఏలూరు కిశోర్, మండల కృష్ణారెడ్డి, రావుల లక్ష్మారెడ్డి, గాదె జనార్ధన్‌రెడ్డి, బెజవాడ రామారావు, చావా గోపి, పేరాల గురునాథం, జిలుగు వెంకటేశ్వర్లు, బెజవాడ కృష్ణ, గాలికోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య యత్నం

*వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:*



వైరాలో కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన వైరాలో వైరా మున్సిపాలిటీలోని 15వ వార్డు దిద్దుపూడి గ్రామానికి చెందిన సామినేని సౌజన్య వైరాకు చెందిన సామినేని వంశీ ఇద్దరు ప్రేమ వివాహం చేసుకున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి కుటుంబ కలహాలతో విసుకు చెందిన సౌజన్య గురువారం వైరా రిజర్వాయర్ వదనద సెల్‌ఫోన్, స్కూటీ తాళం చెప్పులు విడిచి రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. దూకిన వెంటనే ఆమె మనసు మార్చుకొని కాపాడండి కాపాడండి అంటూ అరవడంతో అటుగా వెళుతున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన వైరా ఎస్సై పోలీసులు తాడుతో ఆమెను కాపాడారు. అనంతరం ఆమెను స్థానిక హాస్పిటల్‌లో చికిత్స చేయించారు. సౌజన్యకు ఒక నాగుగేళ్ళ పాప ఉంది. సంఘటనపై వైరా పోలీసులు కేసు నమోదు చేశారు.

## రామచంద్రరావుకు నివాళులు అర్పించిన నగర మేయర్



*ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:*

సీపీఎం సీనియర్ నాయకుడు మాటూరు రామచంద్రరావు(74) బుధవారం ఖమ్మం శ్రీనివాసనగర్ బెస్తత కాలనీలోని స్వగృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, రామచంద్ర రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధిస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో మాటూరి లక్ష్మీనారాయణ, ధనాల శ్రీకాంత్, లెనిల్ చౌదరి, బోగ గిరి, ఖలీక్, మన్నె సుబ్బారావు, నర్సయ్య, కళ్యాణ కృష్ణయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఐదుగురు కార్పొరేటర్లు బిఆర్‌ఎస్‌కి రాజీనామా



*ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:*

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్, 44వ డివిజన్ కార్పొరేటర్ పాలేపు విజయ వెంకటరమణ, 39వ డివిజన్ కార్పొరేటర్ మాడురి ప్రసాద్, 23వ డివిజన్ కార్పొరేటర్ నిరిష అంజిరెడ్డి, 20వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లులను మంత్రి తుమ్మల నాగేశ్వరావు గురువారం కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జావేద్, సైది రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీపీఎం నాయకురాలు మహాలక్ష్మీ మృతి



*కారేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*

సీపీఎం సీనియర్ నాయకురాలు, తెలంగాణ సాయుధపోరాట యోధుడు రాచర్ల జయరామయ్య సతీమణి రాచర్ల మహాలక్ష్మీ (82) గురువారం మృతి చెందారు. వృద్దాప్య సమస్యలతో బాధపడుతూ ఆమె మృతి చెందారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో భర్త రాచర్ల జయరామయ్యతో కలిసి అజ్ఞాత దళానికి సహాయం అంధించారు. తుది వరకు ఉత్సాహంగా సీపీఎం కార్యక్రమాలలో పాల్గొని క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు. మృతదేహాన్ని సీపీఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, మాలోత్ రాంకోటి, ఎర్రిపోతు భద్రయ్య, కొండ వెంకటేశ్వర్లు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శం రాచర్ల మహాలక్ష్మీ, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా, సీపీఎం పట్ల అత్యంత విశ్వాస పాత్రురాలైన రాచర్ల మహాలక్ష్మీ అందరికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొఆన్నరు. అనంతరం మహాలక్ష్మీ మృతి వార్త తెలుసుకున్న ఆయన మహాలక్ష్మీ కుటుంబ సభ్యులతో ఫోను మాట్లాడి సంతాపం, సానుభూతిని తెలిఆరు. సంతాపం తెలిపిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు-టేకులపల్లి ప్రధాన రహదారిలో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.లారీ ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో టేకులపల్లి మండలం ముత్యాలంపాడుకు చెందిన మోకాళ్ల భద్రం అక్కడికక్కడే మృతిచెందగా సాయిరాం అనే వ్యక్తి రెండు కాళ్ల నుజ్జునుజ్జయ్యాయి. సాయిరాంను వెంటనే ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్య సభకు రేణుక ఎంపికవడం హర్షనీయం

*దమ్మపేట ఏజెన్సీ,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:*



రాజ్య సభకు రేణుకా చౌదరి ఏకగ్రీవంగా ఎంపికవడం పట్ల దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కెవి. సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి రెండు పర్యాయాలు ఖమ్మం జిల్లా ఎంపిగాను, రాజ్య సభకు రెండు పర్యాయాలుగా పని చేసిన అనుభవం ఉందని అన్నారు. రేణుకా చౌదరిని రాజ్య సభకు ఎంపిక చేసిన ఏఐటిసి అధ్యక్షులు కార్గె, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## న్యూవిజన్‌లో కవలల దినోత్సవం

*ఖమ్మం,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*

నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో కవలల దినోత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అబాద్ అలీ గురువారం పేర్కొన్నారు. సృష్టిలో అద్భుత విషయాలు అనేకం. దానిలో కవలలుగా జన్మించడం మరో అద్భుతమని, దగ్గర పోలికలతో విభిన్న మనస్తత్వాలతో కనిపించే వారిని చూస్తే సహజంగా ఆశ్చర్య చకితులు అవుతాయని అబాద్ అలీ తెలిపారు. తమ విద్యాసంస్థలో 16జతల కవలలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ట్విన్స్‌డే సందర్బంగా 16జతల కవలల సమక్షంలో కేక్



కట్ చేశారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కవలలకీ శుభాకాంక్షలు తెలిపారు. తమ పాఠశాలలో పనిచేసే ఉద్యోగుల్లో 2జతల కవలలు ఉన్నారని తెలిపారు. అచ్చం



ఒకే పోలికతో ఇద్దరు కనుల ముందు తిరుగుతుంటే చూసే వారికి కన్నుల పండుగగా ఉంటుందని, కుటుంబంలోని తల్లిదండ్రులకు, బంధువులకు తరగతిలోని తోటి విద్యార్ధులకు ఆ అనుభూతి వైవ్యక్తికంగా ఉంటుందని తెలిపారు.




## టెన్త్ పిల్లలు ప్రశాంతంగా పరీక్షలపై దృష్టి సారించాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే పిల్లలు ప్రశాంతంగా ఉండి, పరీక్షలపై దృష్టి సారించాలని భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ పేర్కొన్నారు. భద్రాచలం గిరిజన గురుకులంను గురువారం ఆయన సందర్శించి పాఠశాల 10వ తరగతి బాలికలతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ఏపీవో జనరల్ మాట్లాడుతూ .. పరీక్షలపై ఉన్న భయాన్ని బాలికలు వీడాలని, తగు ప్రణాళికతో చదివితే విజయం మీదేనని టెన్త్ విద్యార్థినిలకు భరోసా కల్పించారు. ఉపాధ్యాయులు పిల్లలకు చక్కని తర్ఫీదు ఇవ్వాలని, పిల్లలు ఒత్తిడికి లోను కాకుండా చూడాలని సూచించారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. కఠినంగా ఉన్న సబ్జెక్టులపై కాస్త దృష్టి ఎక్కువగా పెట్టాలని తెలిపారు. పరీక్ష సమయంలో పిల్లలు ఆరోగ్యం పట్ల కూడా తగు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గిరిజన విద్యా ప్రగతికి ప్రభుత్వం ఐటిడిఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను గిరిజన పిల్లలు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను పాఠశాల బాలికలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, పాఠశాల, కళాశాల టీచర్స్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 25వ తేదీ ఆదివారం జరగనున్న ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి హాజరుకానున్న బీజేపీ విజయసంకల్ప యాత్ర ప్రారంభ భారీ బహిరంగ సభ ఏర్పాటు సమావేశం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం బీజేపీ జిల్లా ఇంచార్జ్ సన్నీ ఉదయ్‌ప్రతాప్ మండల కార్యకర్తలకు, ప్రభారులకు, ఇంచార్జ్‌లకు, మండల ప్రెసిడెంట్‌లకు వారి వారి బాధ్యతలను తెలియజేస్తూ, అలాగే స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మీటింగ్ జరుగు స్థలమైన మార్కెట్ యార్డ్ గ్రౌండ్‌ను పరిశీలించి సభను విజయవంతం చేయడానికై కావాల్సిన సలహాలు, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, భద్రాచలం నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ బిట్రగుంట క్రాంతికుమార్, బీజేపీ భద్రాచలం పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, సీ.హెచ్.వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, నిఖిల్, హరీష్, నక్కా కన్నయ్య, సమ్మయ్య, శేషగిరిరావు, అపక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# గర్భిణీలకు నార్మల్ డెలవరీలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ చూపాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఏరియా ఆసుపత్రిలో ఎక్కువ శాతం నిరుపేదలైన ప్రజల వైద్యం కోసం వస్తుంటారని, అందులో ముఖ్యంగా అమాయకులైన ఆదివాసీ గిరిజన మహిళలకు సిజేరియన్ ఆపరేషన్‌లతో డెలివరీ కాకుండా నార్మల్ డెలవరీ అయ్యేలా సంబంధిత వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌సంబంధిత వైద్య సిబ్బంది సూచించారు. గురువారం తన ఛాంబర్‌లో భద్రాచలం పట్టణ స్త్రీల వైద్య నిపుణులు, రేడియాలజిస్టు వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎక్కువగా సీ -సెక్షన్ ఆపరేషన్ జరిగే ఆసుపత్రుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ దగ్గర ఎందుకు ఎక్కువ శాతం సీ-సెక్షన్ ఆపరేషన్‌లు జరుగుతున్నాయని డాక్టర్లను ప్రశ్నించారు. సీ -సెక్షన్ ఆపరేషన్‌లు తగ్గించి, నార్మల్ కాన్పులు అయ్యే విధంగా ఊడాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వచ్చినప్పుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, ప్రతి సిల్ బర్త్ కేసులను రిజిస్టర్ చేయాలని, ప్రతి కాన్పులను ఆన్‌లైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ఏమైనా సమస్య ఉండి అబార్షన్ చేయాల్సిన పరిస్థితి వస్తే తమ అనుమతి తీసుకోవాలని, అదేవిధంగా స్త్రీలను వైద్య నిపుణులు, రేడియాలజిస్టులు తప్పకుండా ఏరియా ఆసుపత్రి భద్రాచలం నందు రోస్టర్ ప్రకారం డ్యూటీలు వేసుకుని, రోజుకు ఒకరు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఉచితంగా సేవలు అందించాలని ఆయన అన్నారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో అదనపు వైద్యుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని, ప్రతి సబ్ సెంటర్, పీహెచ్‌సీలలో మందులు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో శిరీష, డాక్టర్లు రామకృష్ణ, చైతన్య, పట్టణ ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న డిజిటల్ మేళా

**-విద్యార్థుల టాలెంట్ అమోఘం**

**-ఐటిడిఏ పీవో జనరల్ డేవిడ్‌రాజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం గిరిజన గురుకులంలో గురువారం ప్రథమ్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మేళ పలువురిని ఆకట్టుకుంది. ఈ డిజిటల్ మేళాను భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ లాంఛనంగా ప్రారంభించారు. భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలకు చెందిన 20 పాఠశాలల నుండి దాదాపు 100 మంది బాలబాలికలు ఈ డిజిటల్ మేళాలో పాల్గొని విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు గావించారు. శాప్, ఐటీసీ సౌజన్యంతో ప్రథమం ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 ఇన్స్టిట్యూషన్స్‌లో ఐదు నుండి 10వ తరగతి వరకు బాలబాలికలకు కంప్యూటర్ బెసిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం జరుగుతోంది. ఇందులో భాగంగా బ్లాక్ స్థాయిలో డిజిటల్ మేళాను నిర్వహించగా వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలు ఈ డిజిటల్ మేళాలో పాల్గొని తమ తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ డిజిటల్ మేళాలో పాల్గొన్న అందరికి ప్రశంసాపత్రాలతో పాటు మెమోంటోలను అందజేశారు.

**-విద్యార్థుల ప్రతిభ అమోఘం .. ఏపీవో డేవిడ్‌రాజ్**

విద్యార్థుల్లో ప్రతిభ అమోఘంగా ఉందని భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్ డేవిడ్ వ్యాఖ్యానించారు. భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో నిర్వహించిన డిజిటల్ మేళా లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఇటువంటి ప్రోగ్రాంల ద్వారా బాలబాలికల్లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్‌పై పూర్తి స్థాయి అవగాహన చిన్న పిల్లల వయస్సు నుంచే ఉండాలని సూచించారు. బాలబాలికలకు కంప్యూటర్‌లో మెలకువలు నేర్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ డిజిటల్ మేళాలో ఎంపీపీ పాఠశాల బంజర్ (ప్రథమ స్థానం), భద్రాచలం గురుకులం (ద్వితీయ స్థానం), మైనార్టీ గురుకులం (తృతీయ స్థానం) పొందారు. వీరికి ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవ దాసు, భద్రాచలం జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, హెడ్మాస్టర్ నరేందర్, ప్రదం ఇన్ఫోటెక్ కో.ఆర్డినేటర్ లోకరాజు, టీం లీడర్ జీ.సాయిలక్ష్మి, రాజు, అశ్విని, మమత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవడం అభినందనీయం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*




గిరిజన సంక్షేమ శాఖ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని, మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా క్రీడల్లో పాల్గొని మన పాఠశాలలకు పేరు ప్రఖ్యాతలు తేవడం చాలా గర్వకారణమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో వివిధ క్రీడలలో ఇతర రాష్ట్రాలలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కిన్నెరసానిలో 9వ తరగతి చదువుతున్న జీ.హర్షకుమార్ ఆర్చరీలో తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా కురవిలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొని మొదటి స్థానం సంపాదించి, 600ల మంది ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్న గుజరాత్‌లోని నోయిడా మండలంలో జరిగిన క్రీడలలో ఆయన పాల్గొనడం జరిగిందని, అలాగే అథ్లెటిక్స్‌లో నేషన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ ఛాంపియన్ షిప్‌లో అథ్లెటిక్స్ తరపున డీ.సాయికుమార్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జిల్లా స్థాయిలో పాల్గొని మొదటి ర్యాంకు సంపాదించి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన క్రీడలలో ప్రాతినిధ్యం వహించడం జరిగిందని, అలాగే కబడ్డీ క్రీడలలో కామారెడ్డిలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 17లో పాల్గొని మూడవ స్థానం సంపాదించాడని, అలాగే డీ.నాగచైతన్య అండర్ 14 తరపున జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం చాలా సంతోషకరమని, ఈ విద్యార్థులను స్పూర్తిగా తీసుకుని ఆశ్రమ పాఠశాల, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రీడలలో చురుకుగా పాల్గొని జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యే విధంగా సంబంధిత స్పోర్ట్స్ ఆఫీసర్లు, కోచ్‌లు, విద్యార్థిని, విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని ఆయన అన్నారు. కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ హెచ్.ఎం .చందు, క్రీడల అధికారి బీ.గోపాలరావు, ఏఎస్‌వో వెంకట్రావు, కోచ్‌లు రాంబాబు, నాగరాజు, వీరన్న, వాసు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

బోనకల్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



ఛలోఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువరైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను వైరా-మధిర ప్రధాన రహదారిపై దగ్ధం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందేనన్నారు. కేంద్ర మంత్రుల బృందంతో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తమ ఛలోఢిల్లీ ర్యాలీ తిరిగి చేపట్టడంతో పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరి, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరిలో రైతులపై హర్యానా పోలీసులు విరుకు పడ్డారని, తీవ్రంగా గాయపడిన ముగ్గురు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర ఆస్పత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్ (21) మృతి చెందాడన్నారు. పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని కాల్పులు చేయడం దుర్మార్గమన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశవ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభించడం చాలా బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యంగల కరుణాకర్, యంగల వెంకటమ్మ, సునీత, సుజల, రైతు సంఘం నాయకులు తోటపల్లి కోటి, చావా రామకృష్ణ, మాతంగి జనార్ధనరావు, ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్ పాల్గొన్నారు.




## మంచి మార్కులు సాధించాలి: ఎస్ఐ మధుబాబు



బోనకల్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచిమార్కులు సాధించాలని, పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని బోనకల్ ఎస్ఐ మధుబాబు అన్నారు. మండలంలోని రావినూతల హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన ప్యాడ్స్, పెన్నులు ఎస్ఐ మధుబాబు విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు మంచిశాతం మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు మాట్లాడుతూ డివైఎఫ్ఐ భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తితో యువకుల సమస్యలపై పోరాడుతుందని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని అన్నారు. హైస్కూల్ హెచ్ఎం దామాల పుల్లయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ర్యాంకులు సాధించాలని, ప్రణాళికతో చదవాలని విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ హెచ్‌కానిస్టేబుల్ సువర్ణ బాబు, బ్లూకోడ్ డి.కృష్ణ, పోలీసు సిబ్బంది శేఖర్, రావినూతల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది ఎం.శ్రీనివాసరావు, సిహెచ్.కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గుగులోతు నరేష్, డివైఎఫ్ఐ నాయకులు ధరావత్ హరి, మరీదు వెంకి, గుగులోత్ గణేష్, గుగులోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండించాలి



మధిరరూరల్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త):

ఏపీలో జగన్ ప్రభుత్వం జర్నలిస్టులపై చేయిస్తున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలంగాణ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. గురువారం మధిరలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ గూండాల దాడి, హత్యాయత్నం సంఘటనను తీవ్రంగా ఖండించాలన్నారు. అలాగే బుధవారం కర్నూల్ ఈనాడు ప్రాంతీయ కార్యాలయంపై రాళ్లు రువ్వి కిటికీ అద్దాలు ధ్వంసం చేసి, పనిచేసుకుంటున్న సిబ్బందిని భీతిచెందేవిధంగా ప్రవర్తించటం దుర్మార్గమని, గర్హనీయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చేకూరి శేఖర్‌బాబు, వేమూరి సునీల్, మల్లాది హన్మంతరావు, చెరుకూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

ఎర్రుపాలెం,ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, పాఠశాల దినోత్సవం గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు జీవీఎన్ రాజు అధ్యక్షతన సమావేశంలో జడ్పీటీసీ కవిత, ఎంపీపీ శిరీష, ఎంఈవో భ్రాకర్ పూర్వ విద్యార్థులఅ సంఘ అధ్యక్షులు బీరెళ్ళ శ్రీనివాసరావులు పాల్గొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జామెట్రీ బాక్సులు, పెన్నులు ఎస్‌జెకెఎం కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి గురువారం అందించారు. ఎస్‌కెజెఎం కళాశాల కరస్పాండెంట్ సౌజన్య విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అందించారు. బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, వీరన్న, పీడీ చిన్నయ్యలు అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పీవీఎన్ శేఖర్, సూర్యనారాయణ, పురుమాళ్ళ శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, శశికళ, కరీమున్నీ షాబేగం, బావసన్, కుటుంబరావు, దత్తాత్రేయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఎర్రుపాలెం,ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త) :

రేమిడి చర్ల, కొత్తపాలెం గ్రామంలో సీసీ రోడ్లకు డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిదుల నుండి బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి ఎర్రుపాలెం రూ. 7లక్షలు, రేమిడిచర్ల రూ. 3లక్షలు, కొత్తపాలెం రూ. 4లక్షలకు సీసీ రోడ్డుకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, నాగిరెడ్డి శ్రీను, కొండవీటి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు కంచర్ల వెంకటనర్సయ్య, పిల్ల బోసు, పంచాయితీ కార్యదర్శులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి భట్టితోనే సాధ్యం



మధిరరూరల్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త):

మధిర నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోనే సాధ్యమవుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.334కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గానికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అది కేవలం భట్టి విక్రమార్కతోనే సాధ్యం అన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఆయనపై ఉంచి గెలుపుకు కృషిచేసిన ప్రజలకు ఇచ్చిన మాట మేరకు తొలివిడతగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండునెలల్లోపే రూ.334కోట్ల రూపాయలను రహదారుల నిర్మాణానికి కేటాయించటం జరిగింది. మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు లక్ష్యాన్ని ఎంచుకున్న భట్టి విక్రమార్క ఆదిశగా అడుగులు వేస్తున్నారన్నారు. మధిర మునిసిపాలిటీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చావా వేణు, రంగా హన్మంతరావు, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, తూమాటి నవీన్‌రెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, పారుపల్లి విజయ్‌కుమార్, బొమ్మకంటి హరిబాబు పాల్గొన్నారు.

## బీజేపీ విజయసంకల్పయాత్రను విజయవంతం చేయండి

మధిరరూరల్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 17లోక్‌సభ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలని కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26వతేదీన మధిర అసెంబ్లీలోకి విజయసంకల్పయాత్ర ప్రవేశిస్తుందని తెలిపారు. ఆరోజు ర్యాలీతోపాటు అంబేద్కర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అనినవర్గాల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, దేశ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలతో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న క్రమంలో బీజేపీకి మద్దతుగా ప్రజలంతా కలిసిరావాలని కోరారు. ఈ సందర్భంగా విజయసంకల్ప యాత్ర ప్రచార వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, పెరుమాళ్లపల్లి విజయరాజు, నూతక్కి



నరసింహారావు, వేణుగోపాల్‌రెడ్డి, గుగులోతు నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, అప్పారావు, ఆలస్యం వీరప్రసాద్, సికిందర్, అల్లిక శ్రీకాంత్, తాళ్లూరి సురేష్, దేవరకొండ కోటేశ్వరరావు, బిక్షపతి, జె.రవి, కుంచం కృష్ణారావు, పుప్పాళ్ల చంద్రమౌళి, కేవీ, మిరియాల వెంకటేశ్వరరావు, ఎం.శంకర్, పి.మోహన్‌రావు, పరశురాం, కలసని పరశురాం, నాగేంద్రబాబు, రామయోగేశ్వరరావు పాల్గొన్నారు.

## రమాదేవి సేవలు మరువలేనివి



మధిరరూరల్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త):

మధిర మునిసిపల్ కమిషనర్‌గా మూడేళ్లపాటు పనిచేసిన అంబటి రమాదేవి సేవలు మరువలేనివని చైర్‌పర్సన్ మొండితోక లత కొనియాడారు. బదిలీపై కోదాడకు వెళ్తున్న కమిషనర్ రమాదేవిని గురువారం మునిసిపల్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన షఫీ ఉల్లాను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థలం పంపిణీ చేయకపోతే ఒక్కరోజు నిరసన నిద్రతో పాలకవర్గాన్ని నిద్రలేపుతాం

**- స్థలాల లబ్దిదారుల ఎంపిక అప్పుడు హడావుడి చేసిన కౌన్సిలర్లు ఎందుకు నోరు మెదపడం లేదు**

**- స్థలాన్ని పరిశీలించిన నాయకులు**



కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో పట్టాలు పంపిణీ చేరసిన 807 మందికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సేవ్ కొత్తగూడెం... సేవ్ మున్సిపాలిటీ నినాదంతో పాత కొత్తగూడెంలోని స్థలాలను బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి యెర్రా కామేష్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వాసం రామకృష్ణ దొర, మైనార్టీ నాయకుడు సాధిక్‌పాషా, సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ తదితరులు గురువారం పరిశీలించారు. ఇప్పటికే నాలుగున్నర నెలలు గడిచిపోయిందని, రెవెన్యూ లెక్కల ప్రకారం ఆరు నెలలు గడిచిపోతే పట్టాలు రదనదయ్యే అవకాశం ఉందని, రద్దయితే డ్రాలో ఎంపిక కాబడిన వారి పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ వారునడ కౌన్సిలర్లు పాలకవర్గం రెవెన్యూ అధికారులు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చిత్తశుద్ధితో ఎందుకు వ్యవహరించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే లబ్ధిదారులకు స్థలాలు కేటాయించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరసన నిద్ర కార్యక్రమం చేపట్టి మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాలకవర్గాన్ని నిద్రలేపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, వినయ్ పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): భక్తులకు బాసటగా నిలిచి వారి దాహార్తి తీర్చేందుకు తాగునీటి , చల్లని మజ్జిగ అందివ్వాలనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు పోతురాజు రవి ముందుకు వచ్చారు. ఆయన ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్‌లో మేడారం వెళ్తున్న భక్తులకు, ప్రయాణికులకు కొత్తగూడెం బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకొని ఎండల వల్ల భక్తులు ఇబ్బంది పడకూడదని, మజ్జిగ పంపిణీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సమ్మక్క సారక్కల దయతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సతానత చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ టౌన్ కార్యదర్శి ఆనంద్ అగర్వాల్, సందీప్, శ్రావణ్, షారుక్, రాకేష్, డీఎం మధు, సునీల్, ఆలీభాయ్, లోకేష్, సునీల్, శివ, పవన్, సురేష్, శాంతిరాం, డీజే నవీన్, సన్ని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### బొగ్గు రవాణాలో రికార్డుల పరంపరను కొనసాగిస్తున్న ఏరియా

**- ఏరియా జీఎం శాలెంరాజు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): కొత్తగూడెం ఏరియాలో ఈ నెల 21వ తేదీ నాటికి రైలు మార్గం ద్వారా 2761 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేయడం జరిగింది. తద్వారా 2018-19 ఆర్థిక సంవత్సరంలో రైలు మార్గం ద్వారా 2752 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఇంకా 39 రోజులు మిగిలి



ఉండగానే 2761 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసి గతంలో ఉన్న రికార్డులన్నింటినీ అధిగమించి ఒక సరికొత్త రికార్డును నెలకొల్పి కొత్తగూడెం ఏరియా చరిత్ర సృష్టించడం జరిగింది. ఈ ప్రక్రియలో ప్రధానంగా జేవీఆర్ సీహెచ్‌పీ నుంచి 2246 రేకుల బొగ్గు రవాణా జరుగగా, ఆర్‌సీహెచ్‌పీ నుంచి 515 రేకుల బొగ్గు రవాణా చేసి ఇప్పటి వరకు మొత్తం 2761 రేకుల బొగ్గు రవాణా చేసి సరికొత్త రికార్డును నెలకొలనవడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు మాట్లాడుతూ... ఈ స్థాయిలో బొగ్గు రవాణా రికార్డును సాధించడంలో సంతోషం వ్యక్త పరుస్తూ ఇందులో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగిందని, ఇదే విధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి ఏరియా పురోగాబివృద్ధికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించడానికి కృషి చేయాలని అన్నారు.

## గట్టుమల్ల గ్రామంలో మొదలైన జాతర



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): మండలంలోని గట్టుమల్ల గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. మండల పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల నుంచి



భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గత కొన్ని రోజుల నుంచి సమ్మక్క సారలమ్మ ప్రాంతాలను శుభ్రం చేసి కమిటీ సభ్యులు జాతరకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు.

## జాతీయ రహదారి వెంబడి డ్రైనేజీ కోసం తీసిన గుంతల్లో పంచాయతీ చెత్త





లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): ప్రశాంతినగర్ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి వెంబడి డ్రైనేజీ కోసం తీసిన గుంతల్లో పలువురు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆ గుంటలను పూడ్చివేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించిన నేపథ్యంలో పంచాయతీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ గుంతల్లో మట్టిని పోయకుండా పంచాయతీలో సేకరించిన చెత్తను తీసుకొచ్చి ఆ గుంటల్లో పోయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది తిరిగే జాతీయ రహదారిపై ఇలా చెత్త వేయడం వల్ల ఎవరైనా వాహనదారులు అటువైపు వెళ్తే దిగబడి భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ముందస్తు చర్యల్లో భాగంగా అందులో గ్రావెల్ మట్టిని పోయాల్సిందిగా మండల అధికారులను, జిల్లా అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## మినీ మేడారం జాతరలో కాటన్‌బ్యాగులు పంపిణీ



కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి, జిల్లా అధ్యక్షుడు బరిగెల భూపేష్ ఆధ్వర్యంలో మినీ మేడారం జాతరలో భక్తులకు కాటన్ బ్యాగులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీలో ఉన్న మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి చేతుల మీదుగా భక్తులకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో మొక్కల రాజశేఖర్, ఖయ్యూం, సామల్ల సమ్మయ్య, ధర్మారావు, సైదా బాబు నాయుడు, బానోత్ శ్రీనివాస్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ కే.కొండల్, సాయి పాల్గొన్నారు.




## మంత్రి తుమ్మలను కలిసి ధన్యవాదాలు తెలిపిన సొసైటీ చైర్మన్

చుంచుపల్లి, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం సొసైటీ ప్రస్తుతం సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం మొదలగు నాలుగు మండలాల్లో విస్తరించి ఉందని, సొసైటీకి సొంత భవనం లేనందున రైతుల సౌలభ్యం కోసం జిల్లా



కేంద్రంలోని రైటర్‌బస్తీ, బాబూక్యాంప్ , రైతు మార్కెట్ పరిధిలోని సింగరేణి పాత భవనాలను, ఏదైనా ఒక భవనాన్ని కానీ లేదా సొంత భవనం నిర్మాణం కోసం 500 గజాల ప్రభుత్వ భూమిని కాని కేటాయించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సుజాతనగర్‌లో కలిసి రైతుల తరఫున సంఘం తరఫున వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే ఫోన్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడారు. స్థలం కేటాయించాలని ఆదేశించారు. వెంటనే స్పందించి స్థలం మంజూరు చేయించినందుకు మంత్రి తుమ్మలకు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించిన ఐఎన్‌టీయూసీ నాయకులు



కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, గౌతంపూర్‌లో ఉన్న సమ్మక్క సారక్క జాతరకు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఐఎన్‌టీయూసీ నాయకులతో కలిసి సమ్మక్క సారక్క అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఆర్‌సీహెచ్‌పీ నాయకులకు ఉద్యోగులు సమ్మక్క సారక్క జాతరలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని వారు కోరుకున్న కోర్కెలను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, గౌస్, శనిగరపు కుమార్, మోహన్‌రెడ్డి, నటరాజ్, సత్తార్, రమేష్, చిరంజీవి, పోషం శ్రీనివాస్, రమాకాంత్, అవోక్, రామచంద్రరావు, రవీందర్, బిక్షపతి, గట్టయ్య, సమ్మయ్య, మహేష్, కుమార్, సత్యనారాయణ, బాలాజీ, ప్రవీణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

### క్రమశిక్షణాయుత జీవితం కోసం స్కౌట్స్ అండ్‌గైడ్స్‌లో చేరాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): క్రమశిక్షణాయుత జీవితం కోసం స్కౌట్స్ అండ్‌గైడ్స్‌లో చేరాలని చిరాగ్ ఫౌండేషన్ జిల్లా చైర్మన్ పార్వతిదేవి పాఠశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక బాబూక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బడెన్ పావెల్ జన్మదినం సందర్భంగా వరల్డ్ థింకింగ్‌డేను నిర్వహించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. ప్రపంచ శాంతి కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, హెచ్ఎం నీరజ, రమాదేవి, పార్వతి, భరతమాత, శ్రీనివాసరావు, షేక్ దస్తగిరి, సౌందర్య చందర్‌రావు, మస్సుద్ ఆలీ, జ్యోతి, విజయ్, శ్రీదేవి, రాజేశ్వరి, వెంకటేశ్వర్లు, బీమా తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండల అభివృద్ధికి సహకరించాలి

## -వంతెనల నిర్మాణం పూర్తిచేయాలి -సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ ఏర్పాటులో వ్యాపారులు సహకరించాలి

### -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*ములకలపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*



ములకలపల్లి మండల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలో ఈజీఎస్ఆర్ఎస్ కింద రూ.90 లక్షలు, ప్రత్యేక నిధులు రూ.1.60కోట్లు, తాగునీటి ఇబ్బంది లేకుండా రూ.1.65కోట్లు కేటా యించామని, ఈ అభివృద్ధి పనుల విష యంలో ప్రజలు నాయకులు, అధికారులకు సహకరించాలన్నారు. మండలంలో వర్షాకాలం వస్తే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముత్యాలంపాడు, కొబ్బరిపాడు, తాళ్లపాయ గ్రామాల్లో వంతెనల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని, ఈ పనులను గుత్తేదారులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ ఏర్పాటుకు వ్యాపారులు సహకరించాలి : ఎమ్మెల్యే

ములకలపల్లిలో గత ప్రభుత్వంలో 1200 మీటర్ల పొడవున సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో 700 మీటర్లు పెంచి మొత్తం 1900 మీటర్ల పొడవున దీనిని నిర్మించడం జరుగుతుందన్నారు. వ్యాపారులను మండల కేంద్రానికి పిలిపించి ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రోడ్డుకు ఇరువైపులా 45 నుంచి 50 అడుగుల దూరం విస్తరణ చేపట్టాల్సి ఉందని, అలాగే సెంట్రల్ లైటింగ్‌తో పాటు డ్రైనేజీ నిర్మాణానికి కూడా ఈ విస్తరణ సరిపోతుందన్నారు. వ్యాపారులు తమ వ్యాపారాలు ఈ ప్రకారం చూసుకోవాలని, ఈ నిర్మాణానికి అడ్డులేకుండా చూసుకుని అధికారులకు సహకరించాలని సూచించారు. అనంతరం వ్యాపారులు ఈ మేరకు 45 అడుగుల వరకు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, నాయకులు శెనగపాటి రవి, కారం సుధీర్, తిరుపతిరెడ్డి, శెనగపాటి అంజి, డాక్టర్ వెంకటేశ్వర్లు, మేకల వెంకన్న, వ్యాపారాలు, నాయకులు, పాల్గొన్నారు.

## బీజేపీ విజయ సంకల్పయాత్ర విజయవంతానికి కసరత్తులు



*ఖమ్మం కార్పొరేషన్,(ప్రభాతవార్త):*

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయడం కోసం ఖమ్మం జిల్లా బీజేపీ నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్తినేని ధర్మారావు, మాజీ శాసనసభ్యులు, భద్రకాళి-కాకతీయ క్లస్టర్ ఇంచార్జి మాట్లాడుతూ.. ఈనెల 25 నుంచి జిల్లాలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఇందులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పరమపదోత్సవం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్‌లోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో అధ్యయనోత్సవాలలో భాగంగా గురువారం నమ్మాళ్వార్ల పరమపదోత్సవం వైభవంగా జరిగింది. దేవాలయంలో వేంచేసియున్న 12మంది ఆళ్వారులలో నమ్మాళ్వార్లు ముఖ్యులు. మానవుడిగా పుట్టి భగవంతుని ధ్యానించి తరించిన ఆళ్వార్లుగా, స్వామి పాదాలు నమ్మిన నమ్మాళ్వార్‌గా కీర్తి పొందారు. వేకువజామున సుప్రభాతసేవతో కార్యక్రమాన్ని ప్రారంభించి నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి మండపంలో వేంచేశారు. విష్ణు, లక్ష్మీ, రామానుజ అష్టోత్తరాలను, తిరుప్పావై సేవాకాలాన్ని అనుసంధానం చేశారు. తర్వాత శాత్తుమురై జరిపారు.తిరుమంజనం చేసి తులసిమాలలు స్వామివారికి చక్కగా అలంకరించారు. అర్చక స్వాములు, ఋత్విక్కులు, వేద పురాణ ఇతిహాస, రామాయణ, భగవత్ విషయా లు, పల్లకీ సేవ ముందు పఠించారు. దేవాలయం చుట్టూ పలుమార్లు ప్రదక్షణ గావించారు. సాయంకాలం విష్ణు, సహస్రనామ స్తోత్రపారాయణం చేసి ద్రావిడ భాషలో ఉన్న తిరువాయి మొజీ గ్రంధాన్ని ఋత్విక్కులు అనుసంధానం చేశారు. అర్చకులు నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులను తీసుకొని సీతారామచంద్రస్వామివారి చుట్టూ ప్రదక్షణ గావించి పరమపదానికి వేంచేసిన ఘట్టాన్ని ఆవిష్కరింపజేశారు. ప్రధాన అర్చకులు శ్రీమాన్ బద్రినారాయణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన



*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వైఆర్‌జి లింక్ వర్కర్ బి.జెరీనా ప్రజలకు తెలియజేశారు. లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎయిడ్స్ క్షయ సుఖ వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వైఆర్‌జె కేర్ లింక్ వర్కర్ బీ.జరీనా మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రతియటా ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలను చేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కిరణ్, ఏఎన్ఎం రోషమ్మ, జయసుధ, ఆశా రమణ, లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యూత్ వారు తదితరులు పాల్గొన్నారు.

## బిక్కసానిని సన్మానించిన డీసీవో

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

నూతనంగా జిల్లాకు బదిలీపై వచ్చిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) సయ్యద్ ఖుర్షీద్ గురువారం బూర్గంపహాడ్ సంఘాన్ని పర్యవేక్షించడానికి వచ్చారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., బూర్గంపహాడ్ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు మార్యదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కే.కిషోర్, బీవీ ప్రసాద్, పి.తిరుపత్‌రెడ్డి పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ మున్సిపాల్టీకి రూ.1.50 కోట్ల అభివృద్ధి నిధులు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి తెలిపారు. ఈ అభివృద్ధి నిధులతో మున్సిపాల్టీ పరిధిలో పలు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి హుజూర్‌నగర్ మున్సిపాల్టీని జిల్లాలోనే ఆదర్శవంతమైన మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతామని ఆమె తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కు మున్సిపాల్టీ పాలకవర్గంపక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



*ములకలపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*

మండలంలో పలు శుభకార్యాల్లో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు గురువారం పాల్గొన్నారు. మండల పరిధిలోని చంద్రుకుంటలో జగన్నాధపురం మాజీ సర్పంచ్ గద్దం నతానియేల్-భవానీ, దంపతుల కుమార్తె రిష్మిత స్టెల్లా ఓణీల వేడుక, కుమారుడు రాజీవ్ రఫెల్ పంచెల వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా ముత్యాలంపాడులో పొడియం నారాయణ-ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకలో తాటితో కలిసి పాల్గొని అక్షింతలు వేసి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శెనగపాటి మోహరామణి, సీతారాంరాజు, పామర్తి వెంకటేశ్వరరావు, దుర్గప్రసాద్, సత్యనారాయణ, రాము, ఇనుగంటి రాము, అబ్దుల్‌జిన్నా, యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్, గాదెగోని వెంకటేష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ



*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

గురువారం పీహెచ్‌సీ ఎంపీ బంజర నందు డాక్టర్ ఎం.లక్ష్మీసాహితీ అధ్యక్షతన మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ పీహెచ్‌సీ బంజర నందు ఏర్పాటు చేశారు. మీటింగ్‌కు బూర్గంపహాడ్ మండల తహసిల్దార్, జెడ్పీటీసీ, ఎంపీడీవో, సీడీపీఓ, ఎంఈఓ పాల్గొని పల్స్ పోలియో గురించి పలు సలహాలు, సూచనలు చేశారు. అలాగే అంగన్వాడీ టీచర్‌లకు, ఆశాలకు, ఏఎన్ఎంస్ వైద్య సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఓ ఎంసీహెచ్ చైతన్య పాల్గొన్నారు.

## రైతులపై జరిపిన కాల్పులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

గురువారం బూర్గంపహాడ్ మండలం సారపాక సెంటర్‌లో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) పిలుపుమేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు వైఎస్ రెడ్డి మాట్లాడుతూ.. బుధవారం పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి వద్ద కనీస మద్దతు ధర, ఇతర రైతు డిమాండ్‌ల అమలుకై శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ కాల్పులు జరపడాన్ని వివిధ రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, కాల్పులకు ఆదేశించిన పోలీస్ ఉన్నతాధికారిని వెంటనే అరెస్టు చేయాలని, కాల్పులలో మృతి చెందిన శుభకరన్ సింగ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించి, రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని ఎస్‌కేఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ నాయకులు వీరన్న, రాము, ప్రసాద్, రామకృష్ణ, ఇడమ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త



# జనజాతర మేడారం










**ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మినీ మేడారం జాతర**












**-గద్దెలపై కొలువైన వీరవనితలు**

**-దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం**

**-జనం జనం ప్రభంజనం**

**-నేడు మేడారానికి సీఎం, గవర్నర్ రాక**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

వీరవనితలైన సమ్మక్క సారలమ్మలు వనం నుండి జనంలోకి రావడంతో మేడారం జాతరంతా పులకరించింది. మేడారం గద్దెలపైన కొలువైన వీరవనితలైన తల్లుల దర్శనానికి కోటి మందికి పైగా భక్తజనం రావడంతో మేడారం చుట్టుపక్కల అటవీప్రాంతమంతా జనసంద్రంలా మారింది. ఎక్కడ చూసినా జనం, జనం ప్రభంజనంలా ఇసుకపోస్తే రాలకుండా భక్తులు భారులు తీరడం గత ఏడు కంటే ఈ ఏడు అధికంగా భక్తులు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పోలీసు ఉన్నతాధికారుల ప్రహారాలో ఉన్నతాధికారులు, మంత్రి సీతక్క పర్యవేక్షణలో సొంత వాహనాలతో పాటు కాలినడకన, ఎడ్లబండ్లపై, ఆర్టీసి బస్సులలో జనం కిక్కిరిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోని బస్టాండులు జనంతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల ప్రయాణ సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం హెలిక్యాప్టర్‌ను సదుపాయాన్ని సైతం కల్పించింది. భక్తులు హెలిక్యాప్టర్లలో సైతం మేడారానికి చేరుకుంటున్నారు. ఇప్పటికే 50 లక్షలకు పైగా మొక్కులు తీర్చుకోగా జాతర కిలో మీటర్ల దూరాన పిల్లా పాపలతో కుటుంబాలతో తల్లుల దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. సమ్మక్క సారలమ్మలను పగిడిద్దరాజు, గోవిందరాజులను గిరిజన సాంప్రదాయ ప్రభుత్వ లాంచనాలతో పూజారులు బుద, గురువారాల్లో డప్పు వాయిద్యాలతో, పోలీసుప్రహారాతో గద్దెలపైకి తీసుకొచ్చారు. సాదారణ లైన్లన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వీఐపీటు, వీవీఐపీలకు ఏర్పాటు చేసిన గ్యాలరీలు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయాయి. జంపన్నవాగులో భక్తులు స్నానాల కోసం క్యూ కడుతున్నారు. శివసత్తుల పూనకాలతో కోయరాజుల వేశాదారణతో అడవిగిరిజన బిడ్డల నృత్యాలతో మేడారం మహాజాతర ప్రారంభం కాగా అటవీప్రాంతమంతా పండు పున్నమి వెన్నెల లాగా కాంతులతో విరజిల్లుతుంది. నేడు, రేపు తల్లుల దర్శనార్ధం కోటి 50లక్షలకు పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మినీ మేడారం జాతర**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మినీ మేడారం జాతరలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మణుగూరు మండలంలో తోగ్గూడెం గ్రామం వద్ద మినీ మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లి జాతరకు గురువారం భక్త జనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీసమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భారీ సంఖ్యంలో భక్తులు తరలి వచ్చి నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలు చెల్లించుకున్నారు. వన దేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు పక్కనే ఉన్న రథంగుట్ట అడవీలో వంటలు చేసుకున్నారు. రెండవ రోజు వనం నుంచి సమ్మక్క తల్లిని గిరిజన పూజారులు గద్దెకు తీసుకువచ్చారు. వన దేవతలు సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.


















**జనజాతర సందోహం**




## అన్నదానం అభినందనీయం

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం తోగ్గూడెం మినీమేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిసంవత్సరం జాతర సమయంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి అందజేయడం సంతోషనీయమని మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు దోసపాటి వెంకటేశ్వరరావు, బండారు నర్సింహారావు, దోసపాటి నాగేశ్వరరావు, విశ్వనాథగుప్త, శేషుకుమార్, రమేష్, రాము, బ్రహ్మయ్య, రాజేంద్రప్రసాద్, శ్యామ్, అంజలి, వసుంధర, ఉమ, నాగరత్నమణి, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నవీన్, పుచ్చకాయల శంకర్, గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, వెంకట్రావుగౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ పాఠశాలలో వీడ్కోలు వేడుకలు

పినపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎక్సలెంట్ స్కూల్ ఆఫ్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఎం.డి.ఖాదర్ హాజరయ్యారు. ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో బుధవారం రాత్రి ఫేర్‌వెల్ ఏర్పాటు చేశారు. 9, 10 తరగతి విద్యార్థులు పాఠశాల యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎండి.ఖాదర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పరీక్షల సమయం చాలా తక్కువగా ఉందని, విద్యార్థులు ప్రణాళికాబద్దంగా సిలబస్ పూర్తి చేసుకుని కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సూచించారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోవాలన్నారు. గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులు గణితంలో 10 జీపిఏ పాయింట్స్ సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. ఎక్సలెంట్ స్కూల్ గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ ఎండి.యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువులో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక అంశాలు, విద్యార్థులు నృత్యాలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండి.ఖాదర్, డైరెక్టర్స్ ఎండి.యాకుబ్ షరీఫ్, ఎండి.ఖాన్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కౌట్స్‌అండ్‌గైడ్స్ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

స్కౌట్స్ అండ్ గైడ్స్ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం ఏరియాలోని పీవీకాలనీ సింగరేణి హైస్కూల్ నందు భారత్ స్కౌట్స్ అండ్‌గైడ్స్



సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ థింకింగ్‌డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత సేవాభావంతో ఉండాలని, జాతిసేవలకు అంకితమయ్యేందుకు రాబర్ట్ బాడెన్-పావెల్ స్కౌట్స్ అండ్‌గైడ్స్ విభాగాన్ని స్థాపించారని అన్నారు. ప్రతిసంవత్సరం ఫిబ్రవరి 22న ఆయన సేవలకు గుర్తుగా వరల్డ్ థింకింగ్‌డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తొలుత రాబర్ట్‌బాడెన్-పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్కౌట్స్ అండ్‌గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పాఠశాల హెచ్ఎం స్వరూపారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మండల కార్యదర్శి మృతి బాధాకరం

అశ్వాపురం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త.



ఏఐటీయూసీ మండల కార్యదర్శి అశ్వాపురంకు చెందిన సీపీఐ నాయకులు చింతకాయల అప్పారావు(40)మృతి బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు.అప్పారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు.మృతుని మరణ తెలుసుకున్న అయోధ్య గురువారం మృతుని పార్థివదేహాన్ని సందర్శించి అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి అనంతనేని సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఒరుగంటి బిక్షమయ్య సీపీఐ మండల కార్యవర్గసభ్యులు మేలాపుర సురేందర్‌రెడ్డి రాయపూడి రాజేష్ ఈసపల్లి పవన్‌సాయి యెడెల్లి కమలాకర్ ఇరుగు శ్రీకాంత్ మోతుకూరి బాబూరావు తోట వెంకటనర్సయ్య రెడ్డిబోయిన వెంకన్న భద్రం చందు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) సీనియర్ సభ్యుడు జానయ్య మృతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం సీపీఐ(ఎం) సభ్యులు పారెపల్లి జానయ్య ఆరోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతిచెందారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. జానయ్య మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, ఏ.జె.రమేష్, విచారణ వ్యక్తం చేశారు. సీపీఎం సీనియర్ నాయకుడు జయశంకర్‌రావు, పట్టణ కార్యదర్శి బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావులు, జానయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# వనదేవతల జాతర

**- తోగ్గూడెం మినీ మేడారంలో గద్దెలపైకి వనదేవతలు**

**- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వనదేవతలకు ప్రత్యేక పూజలు**







మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

మండలంలోని తోగ్గూడెం గ్రామం వద్ద మినీ మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లి జాతరకు గురువారం భక్త జనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీసమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలు చెల్లించుకున్నారు. వన దేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు పక్కనే ఉన్న రథంగుట్ట అడవిలో వంటలు చేసుకున్నారు. రెండవ రోజు వనం నుంచి సమ్మక్క తల్లిని గిరిజన పూజారులు గద్దెకు తీసుకువచ్చారు. వన దేవతలు సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని గద్దెలపైకి తీసుకవచ్చే సమయంలో వనమంతా జనజాతరగా మారి కిక్కిరిసిపోయింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతరకు విచ్చేయడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు తరలివచ్చి వచ్చి కొమ్ము నృత్యాలు, డప్పు, డోలు చప్పుళ్లతో అపూర్వ స్వాగతం పలికారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొమ్ము నృత్యాలతో కలిసి డోలు కొట్టి నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు. అడవి తల్లులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుండటంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారు. ఈనెల 24న తిరిగి వనదేవతలు వనప్రవేశం చేయనున్నారు. మణుగూరు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. తరలి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సీఐ ఎస్. సతీష్‌కుమార్. ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# వనం నుంచి జనంలోకి

-గద్దెలపైకి చేరుకున్న సమ్మక్క -గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లు
-బొజ్జాయిగూడెంకు పోటెత్తిన భక్తజనం -జనసంద్రంగా మారిన ఆలయ ప్రాంతం

**ఇల్లెందు, ప్రభాతవార్త:** సమ్మక్క సారలమ్మ జాతరలో కీలకఘట్టమైన రెండో రోజు సమ్మక్క గద్దెలపైకి చేరుకుంది. సారలమ్మ ముందు రోజే గద్దెలపై కొలువుదీరడంతో సమ్మక్క ఆగమనంతో వన దేవతల దర్శనం కోసం బొజ్జాయిగూడెంకు భక్త జనం పోటెత్తారు. గురువారం సాయంత్రం కోయజాతికి చెందిన పూజారులు సాంప్రదాయ ఆచారాలతో సమ్మక్కను గద్దెలపైకి తీసుకొచ్చారు.



అమ్మవారిని గద్దెలపైకి తీసుకొచ్చే సమయంలో సాంప్రదాయ డప్పువాయిద్యాలు, శివశత్తుల పూనకాలతో అమ్మవారిని ఎంతో వైభవోపేతంగా గద్దెలపైకి పూజారులు చేర్చారు. సమ్మక్కను



గద్దెలపైకి తీసుకొచ్చే సమయంలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం పరుగులు తీశారు. ఈ సమయంలో వనం మొత్తం ఆధ్యాత్మిక చింతను సంప్రదించుకుంది. గురువారం రాత్రి ఇద్దరు అమ్మలు గద్దెలపై కొలువుదీరడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు ఇల్లెందుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా



బొజ్జాయిగూడెంకు తరలివస్తున్నారు. నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తూ భక్తులు తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. శుక్రవారం గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు భక్తులు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం పాఠశాలలకు సెలవు సైతం ప్రకటించడంతో భక్తుల రద్దీ మరింత పెరగనుంది. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ది చెందిన సమ్మక్క-సారలమ్మ



జాతర ఆద్యంతం ఆధ్మాక శోభను సంతరించుకుంటుంది. నమ్మికొలిచే భక్తుల కొంగుబంగారంగా అమ్మవార్లు తమ కష్టాలను కడతేరుస్తున్నారని భక్తులు పేర్కొంటున్నారు.

## వ్యవసాయశాఖా మంత్రిగా పనిచేయడం ఎంతో సంతృప్తినిస్తుంది

**- రైతుల సంక్షేమం కోసం కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు అభినందనీయం**
**- మంత్రి తుమ్మల**

**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తాను రైతేనని, మంత్రి వర్గంలో తాను వ్యవసాయశాఖా మంత్రిగా పనిచేయడం ఎంతో సంతృప్తినిస్తుందని వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం



తల్లాడ మండలంలోని నర్సింహారావు పేట గ్రామంలో భద్రాద్రి కోల్డ్ స్టోరేజీను ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు కూడా ఎప్పటికప్పుడు మార్కెట్లుకు వస్తున్న కొత్త పంటలు వాటిని సాగు చేయు విధానం, సాంకేతిక పరిజ్ఞానం, పంట నిల్వ చేయడం,



వాటిని మార్కెట్లోకి విడుదల చేసే విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా నీరు రాకపోయినా గోదావరి జలాలను తల్లాడ మండలానికి తీసుకువచ్చి పంటలను పండించడమే తన చిరకాల కాంక్షఅని, దేశానికే వెన్నెముక అయిన రైతు సుభిక్షంగా ఉండాలన్నదే తన విధానం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రైతు పండించిన పంటను నిల్వ చేయడం కోసం యాజమాని చావా శ్రీనివాసరావు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అని కొనియాడారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం అధికారులు, రైతులను చైతన్యపరచాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తుమ్మల కొంత మంది నాయకులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చురకలంటించారు. ఈ సందర్భంగా చావా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాగమయి, రాందాస్ నాయక్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చావా కుమార్తె చావా లక్ష్మి ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు విజయనిర్మల, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, నల్లమల వెంకటేశ్వరరావు, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏరెడ్డి హనుమంతరెడ్డి, సిపిఐ



భద్రాద్రి జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మానుకొండ రాధాకిషోర్, సున్నా రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు మారెళ్ళ మమత, నల్లమోతు మోహన్‌రావు, తుమ్మలపల్లి రమేష్, దిరిశాల నరసింహారావు, దుండేటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి వినతి

**ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త22:** సింగరేణి జేకే సిఆర్ క్లబ్ నందు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయుసీ అనుబంధ సింగరేణి కాలరీ వర్కర్స్ యూనియన్‌అధ్వర్యంలో గురువారం జీఎం జాన్ ఆనంద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ క్లబ్‌లో పేర్కొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికితీసుకొని వెళ్ళారు. జీఎమ్.క్లబ్ ప్రాంగణంలో ఉన్న సిమెంట్ కోర్టును తొలగించి సింథటిక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసంఘటిఫ్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారయ్య, ఇల్లందు బ్రాంచ్ కార్యాదర్శి నజీర్ అహ్మద్, జీఎం కార్యాలయంఫిట్ కార్యదర్శులు కిషోర్, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.






## రెవెన్యూ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించండి: అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ



**కామేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** రెవిన్యూ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించాలని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మధుసూదన్‌నాయక్ కోరారు. కామేపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తహశీల్దార్ సుధాకర్, సిబ్బందితో రెవిన్యూ కార్యకలాపాలపై సమీక్షించారు. పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని కోరారు. పెండింగ్ సమస్యల పరిష్కార విషయంపై కూడా దృష్టి సారించాలన్నారు. సర్టిఫికెట్ల జారీ, కళ్యాణలక్ష్మీ, రిజిస్ట్రేషన్ తదితర అంశాలను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ సక్రునాయక్, జూనియర్ అసిస్టెంట్ ఆనంద్, కార్యాలయం సిబ్బంది కన్నమాల శ్రీనివాస్, బావుసింగ్ పాల్గొన్నారు.

## కొమ్మినేపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆర్‌జేడీ



**కామేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారో...? అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆదర్శత్వాన్ని, మధ్యాహ్న భోజన బియ్యం వివరాలను అడిగి తెలుసుకుని విజిటర్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త22:**



పంటలక గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టగ ఈ రైతులపై కేంద్ర ప్రభుత్వం పోలీసు కాల్పులు చేయటం సరైందికాదని ఇది దుర్మార్గమైన చర్య అని కేంద్ర ప్రభుత్వ,మోడీ రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తు వామపక్షల అధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ,బిజేపి ప్రభుత్వం పూర్తిగ కార్పొరేట్ సంస్థల చెప్పు చేతల్లో పనిచేస్తుందన్నారు. అసంస్థలకే రాయితీలు ఇస్తు ఇతర వర్గాలనునిర్వీర్యం చేస్తుందన్నారు. ఇందు కోసం రైతాంగ వ్యతిరేక చట్టాలను అమలు చేయా లని చూస్తుందన్నారు, రైతులు పండిచే పంటలకు గిట్టుబాటు ధర కలిపిం చటంలో విఫలం చెందిన ఈ ప్రభుత్వం ఇందు కోసం పోరాటం చేసే రైతులపై కాల్పులు జరపటం సిగ్గుచేటు అన్నారు. భవిష్యత్తులు ఈ ప్రభుత్వం అధికారంలోకొనసాగితే రైతాంగ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని దీన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎచంద్ర అరుణ, సారంగపాణి, తుపాకుల నాగేశ్వరరావు, తాళ్ళూరి కృష్ణ, రాంసింగ్, ఆలేటి కిరణ్, మోన్‌రావు, గురునాథం, రంజాన్ తదిరులుపాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌కు ఆహ్వానం



*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28 వ తారీఖున ఎర్రగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ – తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ ఫెయిర్ అధికారి చలపతిరాజు, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ తెలియజేశారు. గురువారం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించటం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొనే ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని, 6 నుండి 9 తరగతుల విద్యార్థులుమాత్రమే పోటీలలో పాల్గొనాలని, ఆరోగ్యం, లైఫ్‌స్టైల్ – ఎన్విరాన్‌మెంట్, వ్యవసాయం అనే మూడు అంశాలపైవిద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులుఉంటాయని, ఈ సైన్స్ ఫెయిర్‌లో నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో వ్యర్థాలతో ప్రత్యేక ప్రయోగాలను ప్రదర్శించటంజరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ ఫెయిర్ అధికారి సెల్ నెం 9247296012 లో సంప్రదించాలని కోరారు.

## భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం



*ముదిగొండ,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*

బాణాపురం గ్రామానికి చెందిన కళాకారుడు చట్టు నగేష్ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. విషం తెలుసుకున్న బాణాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సమాచారం ఇవ్వటంతో వెంటనే స్పందించిన భట్టి విక్రమార్క హాస్పిటల్ అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం చేయించాడు. పూర్తిగా కోరుకున్న చట్ట నగేష్ భట్టి విక్రమార్క చేసినటువంటి సహాయాన్ని గుర్తు చేసుకొని గ్రామ కాంగ్రెస్ నాయకుల సహాయంతో భట్టి విక్రమార్కకి గురువారం వైఎస్ఆర్ విగ్రహం నందు భట్టి విక్రమార్క ఫోటోకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం పూర్ణచంద్రరావు, ఆవుల పెద్దపిరెడ్డి, మరికంటి వెంకటేశ్వర్లు,ఆవుల లక్ష్మ రామారెడ్డి, తేజావత్ ధర్మానాయక్, మరికంటి బాబు, మరికంటి వీరబాబు, గుండాల వెంకటప్పయ్య, బొడ్డు దొందయ్య, శీలం శ్రీను, కారంగి సాయి, యువ నాయకుడు అబ్దుల్ సలాం, కృష్ణమహేంద్ర, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్ పేట వాస్తవ్యులు పమిడి గంట వెంకటరమణమూర్తి, మధుస్మిత రూ.1లక్ష విరాళాన్ని అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవస్థానం ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## శ్రీసాయి మందిరంలో అన్నదాన ం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీసాయిబాబా వారి మందిరంలో గురువారం నాళం పట్టాభిరామయ్య,మంజుల దంపతులు అన్నదానం జరిపారు. 1000 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేష్ కలిసి శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గురుకులంలో కళావేదికను నిర్మించిన పూర్వ విద్యార్థి



*దమ్మపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

తాను చదువుకున్న గిరిజన గురుకుల పాఠశాలలో ఓ పూర్వ విద్యార్థి విద్యార్థుల సౌకర్యార్థం కళావేదిక నిర్మించి గురువారం ప్రారంభించడం జరిగింది. మండల కేంద్రం దమ్మపేటలో గల గిరిజన గురుకుల పాఠశాల,కళాశాలలో 1990–95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి బాణోత్ కోట్యా నాయక్ పాఠశాల ప్రాంగణంలో రూ.4లక్షల వ్యయంతో అధునాతన కళావేదికను ఏర్పాటు చేశారు. అట్టి కళావేదికను గురువారం ప్రారంభించిన అనంతరం కోట్యా నాయక్ మాట్లాడుతూ తాను దమ్మపేట గురుకులంలో చదివి అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీకి అధిపతిగా ఉన్నానని అన్నారు. బానోత్ కోట్యా ఫౌండేషన్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఈ స్థాయికి రావడానికి తాను ఎంతగానో కష్టపడ్డానని అన్నారు. విద్యార్థులందరూ పాజిటివ్ దృక్పధంతో ఆలోచించి విభిన్నమైన రంగాన్ని ఎంచుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ శ్యామ్‌కుమార్, బాలాజీ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో నరేంద్రమోడి దిష్టిబొమ్మ దహనం



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

రైతులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ఒకరి మృతికి కారణమైన కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రం అశ్వారావుపేటలో నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో రైతు ఉద్యమకారులపై పోలీసులు జరిపిన కాల్పులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు జరిపిన ఈ కాల్పుల్లో శుభకరణ్‌సింగ్ అనే యువరైతు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల పట్ల, మద్దతు ధరల పట్ల దుర్మార్గమైన మొండి వైఖరి అనుసరిస్తుందని ఇందుకు నిదర్శనమే ఢిల్లీలో జరిగిన సంఘటన అని అన్నారు. యువ రైతు మృతికి కారణమైన మోడీ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినేపల్లి ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, కంగాల కల్లయ్య, గొంది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.




## రైతులపై కాల్పులను ఖండించిన ఎస్‌కెఎం



*దమ్మపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

ఢిల్లీలో శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్‌లతో కాల్పులు జరపడాన్ని సంయుక్త కిసాన్‌మోర్చా (ఎస్‌కెఎం) తీవ్రంగా ఖండించింది. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని గండుగులపల్లి గ్రామంలో కేంద్రప్రభుత్వ తీరును నిరశిస్తూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న రైతుల పైన జరిపిన కాల్పుల్లో 23ఏళ్ళ శుభకరన్ సింగ్ అనే యువకుడు మరణించడం బాధాకరమన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులు, యువతను కేంద్రం శత్రువులుగా చూస్తూ దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. కాల్పులు జరిపిన వారిని, కాల్పులకు ఆదేశించిన పోలీస్ ఉన్నతాధికారిని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర తీరుకు నిరసనగా రానున్న రోజుల్లో చర్చలు జరిపి దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్లపూడి రాము, దొడ్డ లక్ష్మినారాయణ, తంగెళ్ళమూడి శివకృష్ణ, బండి ఆదినారాయణ, కురసం ముత్యాలరావు, కేసరి వెంకటేష్, బి కుమార్, గంగరాజు, కేశవరావు, లక్ష్మయ్య, నర్సింహారావు, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి చికిత్స నిమత్తం ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన ఎల్‌ఓసి చెక్కును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా అందజేశారు. ములకలపల్లి మండలం మంగపేట గ్రామానికి చెందిన వి కృష్ణస్వామి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వాన్ని కోరగా ఎమ్మెల్యే జారె రూ.1.90లక్షలు మంజూరి చేయించి గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వీరాస్వామికి అందజేశారు.

## వాక్యాధారంతో కట్టబడిన మందిరాలు నిర్జీవమైనవి...

**ప్రొఫెసర్ డా॥ ఎస్ జాన్‌రాజ్**

*ఖమ్మం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*

వాక్యాధారంతో కట్టబడని మందిరాలు నిర్జీవమైనవని, అటువంటి మందిరాల్లో అపవాది బోధ, ఆధారాలు, పండుగలు, దినాలు ఉంటాయని నెల్లూరుకు చెందిన ఏసీటీసీ బైబిల్ కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ డా॥ ఎస్ జాన్‌రాజు గురువారం పేర్కొన్నారు. ఖమ్మం యావే సమాజ ప్రార్ధనా మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అధ్యక్షతన రమణగుట్టలో గురువారం యావే సమాజ ప్రార్ధన మందిర 8వ వార్షికోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ



వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డా॥ ఎస్ జాన్‌రాజ్ బైబిల్‌ను బోధిస్తూ యాషువ మెస్సీయ్యను అనుసరించేవారు. పరమతండ్రి ప్రవక్తలతో మాట్లాడిన పవిత్రమైన హిబ్రూ భాషనే ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. హిబ్రూ భాస నుండి ఇతర భాషల్లోకి తర్జుమా చేయు క్రమంలో అనేక దోషాలు దొర్లాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రత్నబాబు, ప్రసాద్ జి, స్టీఫెన్‌పాల్, సువార్త సహకారులు బొజ్జ వివేక్, మోదుగు మోషే, రూఫ్వాల్, బాసిపంగు ప్రసాద్, ఆంబోజి జీవరత్నం, పాలడుగు జీవన్, కొరకొప్పుల దేవిడ్, పాలడుగు అనిత, పావని, సునీత, సుజాత, స్వరూప, కళమ్మ, రూతు, రిబ్కా, ఎస్తేరు, సౌమ్య, సుధాతో పాటు ఖమ్మం, వరంగల్, పైనంపల్లి, రాంపురం నుండి వచ్చిన విశ్వాసులు పాల్గొన్నారు.

# పంజాబ్ హర్యానా రైతులపై పోలీస్ కాల్పులను ఖండించండి




**కారేపలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
కారేపల్లి మండలం మాదారం గోవింద్‌తండా గ్రామాల్లో గురువారం మిర్చి రైతుల కూలీల వద్దకు వెళ్ళి ప్రచారం నిర్వహించి చేల వద్దనే కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ.... మోడీ కేంద్ర ప్రభుత్వ బీజేపీ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విదానాలు అనుసరిస్తుందని ఆరోపించారు. గతంలో కరోనా కాలంలో 750మంది అమరుల సాక్షిగా కోటి 20 లక్షల మంది రైతుల సమక్షంలో ఢిల్లీ రైతులకు కేంద్రం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక 3నల్లచట్టాలను విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకుంటానని రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తానని ఎంఎస్‌పి పంటల గిట్టుబాటు ధర చట్టాన్ని అమలు చేస్తానని కార్మికుల 4లేబర్ కోడ్‌లను వెనక్కు తీసుకుంటానని లిఖితపూర్వకంగా హామీలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి వాటిని దొడ్డిదారిన అమలు చేస్తున్నాడని ఇచ్చిన మాటను హామీలను అమలు చేయాలని శాంతియుతంగా పంజాబ్ హర్యానా లక్షలాది మంది రైతాంగం నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రైతులపై ఉక్కుపాదం మోపి పాషనికంగా లాఠీ చార్జీలు చేయడం టీఆర్ గ్యాస్ వదలటం రబ్బరు బుల్లెట్లతో కాల్పులు జరపటం మూలంగా వందలాది మంది గాయపడి 24ఏండ్ల యువరైతు మరణించినాడని ఈ ఘటనకు కేంద్రంలో ఉన్న మోడీ బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. కాల్పులకు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలని, బాధ్యులపై పోలీసు అధికారులను ఉద్యోగాల నుండి తొలగించాలని, మరణించిన రైతు కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాసిస్టు చర్యలను అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించి సంయుక్త మోర్చా ఎస్‌కె ఎం ఇచ్చిన పిలుపులలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకె ఎమ్మెస్ మండల నాయకులు కావేటి నాగేశ్వరరావు, బి వీరు, పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి, వీరు తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ కరువైతే రోడ్లు ఇలానే...!

## సీసీ రోడ్డులా కనిపించే కంకర తేలిన రోడ్డు అంతే సిమెంట్ రోడ్డుపై తేలిన కంకరతో దర్శనం





**కారేపల్లి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
సీసీ రహదారి వేసి సంవత్సరాలు కాలేదు. వేసిన స్వల్ప వ్యవధిలోని సిమెంటు కంకర తేలి అధ్వాన్నంగా మారిన వైనం. రహదారి నిర్మాణంలో ఉన్న క్రమంలో పర్యవేక్షణ కరువైతే గ్రామాల్లో రహదారులు ఇలా ఉంటాయని అనడానికి నిదర్శనం. కారేపల్లి మండల పరిధిలోని గుంపెళ్ళగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్ళే రహదారి ఇబ్బందికరంగా ఉండటంతో ప్రజల అనేక విన్నపాల మేరకు సుమారు 90మీటర్ల మేర రూ. 4లక్షలు గ్రామ పంచాయితీ నిధులతో సిమెర్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేసి 2సంవత్సరాలైనా కాకముందే రోడ్లపైన కంకర తేలి కనిపిస్తోంది. అసలు ఇది సీసీ రోడ్డా..? లేక కేవలం కంకర మిక్సర్ పోసి వదిలేసారా..? అనే విధంగా దర్శనమిస్తుంది. గుత్తేదారు కాసుల కక్కుర్తిలో నాణ్యతలేని మెటీరియల్ ఉపయోగించడంతోనే ఇలా జరిగిందని ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఇలాంటి గుత్తేదారులను అదికారులు ప్రోత్సహించడం వల్లనే ఇలా ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ రోడ్డుకు బిల్లు చెల్లించలేదని, పంచాయితీ కార్యదర్శి నగేష్ పేర్కొన్నారు. కంకర తేలిన రోడ్డుకు ఇప్పటికే బిల్లుల చెల్లింపు కొరకు ఎంబి రికార్డు చేశారు. అయితే రోడ్డు బిల్లుల చెల్లింపులో భాగంగా నాణ్యత పరిశీలించి ఎంబి రికార్డు చేయాల్సిన అధికారి పరిశీలించకుండానే ఎంబి రికార్డు చేశారా..? లేక సదరు రోడ్డును ఎంబి రికార్డు చేయడానికి ఏమైనా తీసుకున్నారా...? అనే అంశం ఉన్నతాధికారులు విచారణ చేస్తే బయటకు వచ్చే అవకాశం ఉంది.

# జమ్మాళ్ళపల్లి శివారులో సమ్మక్క-సారక్కల జాతర హోరు

## సాంప్రదాయ రీతిలో గజ్జల సవ్వడిలతో భక్తులు- అంగరంగ వైభవంగా వనదేవతల జాతర





**కారేపల్లి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
అంగరంగ వైభవంగా నవదేవతల జాతరతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. జమాల్లపల్లి సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పరిధిలోని జమల్లపల్లి సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పరిధిలోని జమాల్లపల్లి శివారు గుట్టపై వెలసిన సమ్మక్క-సారలమ్మ అమ్మవ్లా జాతర పేరేపల్లి గ్రామ ఆదివాసీ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజున గద్దల పైకి పగివడిద గోవిందరాజులు దర్ధనం ఇవ్వగా... 2వ రోజు సారలమ్మను అత్యంత భక్తి శ్రద్దల మధ్య గద్దల పైకి తీసుకువచ్చారు. 3వ రోజైనా గురువారం సమ్మక్క తల్లిని శివసత్తులు నాట్యమాడగా.. డీజే చప్పుళ్ళ మధ్య బాలురు కేరింతల మధ్య ప్రత్యేక వనం నుండి ఆ సమ్మక్క తల్లిని గద్దెల పైకి ఆహ్వానించిన తీరుతో సామాన్యులు సైతం నృత్యంతో పరవశించసాగారు. సుమారు 4రోజుల పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలు గద్దెలపై కొలువుదీరిన వనదేవతల ప్రత్యేక పూజల అనంతరం 24న జాతర ముగింపు వేడుకలు జరగనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు బత్తుల సీతారామమ్మ, ఆలెం సుగుణ, ఆలెం పద్మ, అజ్మీర లక్ష్మీ, కమిటీ సభ్యులు బచ్చుల లక్ష్మీనారాయణ, ఆలెం గురవయ్య, యదల్లపల్లి శ్రీను, పులసమ్ రాజశేఖర్, అలం రాంబాబు, ధనసరి శ్రీనివాస్, దానసరి బిక్షపతి, జబ్బా శ్రీను, ఈసాల వీరన్న, అలెం నాగేశ్వరరావు, అలెం కోటేశ్వరరావు, అలెం కోటయ్య, పులసం వెంకటేశ్వర్లు, అలెం గోపయ్య, అజ్మీర రాములు, అలెం చంద్రయ్య, అలెం లింగరాజు, గ్రామస్తులు తదతరులు పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమంలో కవల సోదరుల జన్మదిన వేడుకలు



**వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**
అంతర్జాతీయ కవలలు దినోత్సవం నాడు జన్మించిన కవల సోదరులు, మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకటరోహన్, గుడిమెట్ల వెంకటరోషన్ పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. గురువారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించడం, ఆదరించడం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్ధులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతిగృహం ఇంచార్జి కె.విజయకుమారి, దమయంతమ్మ, మంగమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

**వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలో ఈ క్రింది ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మత్తులు నేపద్యంలో శుక్రవారం ఉందయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించగలరని విద్యుత్ కార్యాలయం తెలిపింది. ద్వారకానగర్, పాత గ్రామపంచాయతీ రోడ్డు, హనుమాన్ బజార్, బిసి కాలనీ ఎక్సైజ్ ఆఫీస్, పాత తండా శాంతినగర్, టిచ్చర్ కాలనీ, అయ్యప్ప స్వామి ఆలయం వైష్ణవి ఫ్యాక్టరీ ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మత్తులు నేపద్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది.

## దేశంలో పేదరికాన్ని పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం: పోటు ప్రసాద్




**కొణిజర్ల, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో దొండపాటి భవన్‌లో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఐ కొణిజర్ల మండల సమితి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసూనత దేశంలో పేదరికం పెంచి పోసించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్ర బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి వేములకొండ రమేష్, మండల నాయకఉలు స్వర్ణ రమేష్, పిట్టల రాంబాబు, పాపగంటి సుదర్శన్, తుమ్మనబోయిన ముత్తయ్య, తండు సోమయ్య, తోటపల్లి సీతారాములు, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లంకపల్లి హెచ్‌డబ్ల్యూసిను పరిశీలించిన జాతీయ నాణ్యత ప్రమాణాల తనిఖీ బృందం

పెనుబల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జాతీయ నాణ్యత ప్రమాణాల తనిఖీ బృందం సభ్యులు డాక్టర్ ప్రహ్లాద గుంజల్, డాక్టర్ రాజేష్ అరోక్స్‌లు గురువారం మండల పరిధిలోని లంకపల్లి దవఖానాలో అందించే ముఖ్యమైన విభాగాలైన గర్భిణీలకు, చిన్న పిల్లలకు ఇచ్చే సేవలు, కుటుంబ నియంత్రణ, యుక్త వయసు పిల్లలకు అందించాల్సిన సేవలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు, రక్త పరీక్షలు, వాటి నివేదికల గూర్చి అందుబాటులో ఉన్న ఔషధాలు వాటి లభ్యత గురించి, రోగులకు అందుతున్న చికిత్స యొక్క నాణ్యత వివరాలు గురించి, హాస్పటల్ భవనం, అందుబాటులో ఉండాల్సిన పరికరాలు, వాటి యొక్క పనితీరు,



పాటించాల్సిన శుభ్రత వివరాలు, సిబ్బంది పనితీరు, వారు పాటించాల్సిన బాధ్యతలు, 14 జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి, ఉండవల్సిన రికార్డులు, రిజిస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సీతారాం పర్యవేక్షణలో బృందంతో పాటు లంకాసాగర్ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సౌమ్య, ఎంఎల్‌హెచ్‌పి అలేఖ్య, క్వాలిటీ మేనేజర్ ఉపేందర్, బయో మెడికల్ ఇంజనీర్ ఇస్రావత్‌రెడ్డి, సీహెచ్ఓ కళావతి, హెచ్ఈఓ శ్రీనివాస్, హెచ్ఎస్ ప్రకాశరావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ నిర్మలకుమారి, ఎల్‌టి కిరణ్, శ్రీనివాస్, ఫార్మాసిస్ట్ కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ రవికుమార్, త్రివేణి, నాగమణి, రాణి, ఎంఎల్‌హెచ్‌పి సౌజన్య, పుల్లమ్మ, త్రివేణి, ప్రతిభ, శిరీష, హెడ్‌డబ్ల్యూసి లంకపల్లి పల్లె దవాఖానా సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి వికిత, ఎఎన్ఎం కుమారి, ఆశా కార్యకర్తలు వెంకట లీల, నాగమణి, అపర్ణ, గంగ, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు

## వంశీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని హనుమాతండా గ్రామానికి చెందిన మట్టా అభిమాని బాణావత్ వంశీ పుట్టిన రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

నూతనంగా కల్లూరు ఎస్సైగా నియమితులైన షేక్ షాకీర్‌ను గురువారం కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గోను వెంకట కృష్ణ, కిసాన్ ఉపాధ్యక్షులు మత్తిని శ్రీనివాసరావు తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గురువారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ళపై మెట్లు ఎక్కి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే అభిమాని



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

సత్తుపల్లి శాసనసభ్యురాలిగా డాక్టర్ మట్టా రాగమయి గెలవాలని మొక్కుకున్న మండల పరిధిలోని కప్పలబంధం గ్రామ పంచాయితీకి చెందిన ఎమ్మెల్యే అభిమాని బీరవల్లి మాధవ్ మొక్కు చెల్లించుకున్నాడు.. ఎమ్మెల్యే మట్టా రాగమయి గెలుపును కాంక్షిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా గౌరీ పట్నం నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రాన్ని గురువారం దర్శించుకుని పుణ్యక్షేత్రంలో 176 మెట్లు మోకాళ్ళపై నడుస్తూ మొక్కు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా కల్లూరు మండల ప్రజలతో పాటు కాంగ్రెస్ శ్రేణులు మాధవ్‌ను అభినందించారు.

## గ్రామ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషిచేస్తా

## - కుర్నవల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన చైర్మన్

తల్లాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కుర్నవల్లి గ్రామ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతురాజు కోటయ్య అన్నారు. గ్రామ స్పెషలాఫీసర్, ట్రాన్స్‌కో ఎఈ సుందర్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులుగా ఎక్కిరాల వెంకటేశ్వర్లు, అయిలూరి రామిరెడ్డి, కర్నాటి దుర్గ, ఇనపనూరి శ్రీనివాసరావులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా ఎంపిక చేసిన గ్రామపెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు నిధులు తీసుకురావడానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అయిలూరి వెంకట కోటారెడ్డి, అన్నెం వెంకటేశ్వర్‌రెడ్డి, అన్నెం కోటారెడ్డి, కట్టా దర్గయ్య, అయిలూరి లక్ష్మారెడ్డి, గంటల వెంకటాచారి, అయిలూరు శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## మోడి ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలి



పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఢిల్లీలో రైతుల సమస్యల పరిష్కారం కోసం అనేక రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్న రైతుల పట్ల కర్కశ విధానాలను నరేంద్ర మోడి ప్రభుత్వం అమలు చేస్తుందని, రైతుల ఆందోళనలను అణిచివేయడానికి రైతులపై కాల్పులు జరిగిన ఘటనలో ఒక రైతు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, ఎంతో మంది రైతులు గాయపడ్డారని, ఈ ఘటన దేశ రైతాంగానికి, దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని రైతు సంఘం నాయకులు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా గురువారం స్థానిక వీఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రైతులకు వ్యతిరేకంగా పనిచేసిన ప్రభుత్వం ఇప్పటివరకు నిలబడలేదని రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజానీకం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొమ్మినేని సుధాకర్, గాయం తిరుపతిరావు, వ్య.కా.సం. నాయకులు బీరెల్లి లాజరు, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, నల్లమల ప్రతాప్, పొదిల భాస్కర్, తడికమళ్ళ వెంకటేశ్వరరావు, చిల్లిముంత ముత్తారావు, వెంకట నర్సయ్య, మిద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు తనిఖీ



పెనుబల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో క్రాప్ బుకింగ్ ఎన్హాన్స్‌మెంట్ యాప్‌లో పంట నమోదు కార్యక్రమం ద్వారా పంట నమోదు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వరి కాండం తొలుచు పురుగు నివారణ కోసం పంట పిలకల దశలో పురుగు ఆశిస్తే కార్బాఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 10 కేజీలు వేయాలని, కాండం తొలుచు పురుగు పొట్ట దశలో ఆశిస్తే లీటర్ నీటికి 0.3 ఎంఎల్ క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 ఎంఎల్ టెట్రానిలిప్రోల్ అనే పురుగు మందును పిచికారి చేసి నివారించుకోవాలని, అలాగే వరిలో అగ్గి తెగులు నివారణ కోసం లీటర్ నీటికి 0.6 గ్రాములు ట్రైసైక్లజోల్ లేదా 1.5 ఎంఎల్ ఐసోప్రోథియోలిన్ లేదా 2.5 ఎం.ఎల్ కాసుగామైసిన్ మందును పిచికారి చేసి నివారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి, లంకపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి, షర్మిద, ౦తులు వంగాల జనార్ధన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించండి

తల్లాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఎన్నికల నేపథ్యంలో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదేశించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం రికార్డులను పరిశీలించి, తహశీల్దార్ రవికుమార్‌తో మాట్లాడారు. ధరణితో పాటు ఇతర సర్టిఫికేట్లు, భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఆర్ఐలు శ్రీనివాసచారి, భాస్కర్, ఉన్నారు.

# యువ రైతు మృతిని నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఛలోఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువరైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను నాయుడుపేట చౌరస్తాపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ మండల నాయకులు నందిగామ కృష్ణ మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందేన్నారు. కేంద్ర మంత్రుల బృందంతో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తమ ఛలోఢిల్లీ ర్యాలీ తిరిగి చేపట్టడంతో పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరి, శంభు పాయింట్లలో తీవ్ర



ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుకు పద్దారని, తీవ్రంగా గాయపడిన ముగ్గురు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర ఆస్పత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్ (21) మృతి చెందాడన్నారు. పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని కాల్పులు చేయడం దుర్మార్గమన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశవ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభించడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలోపెద్దతండా పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మోరబోయిన పుల్లయ్య, సిఐటియు నాయకులు కస్తాల ఆంటోనీ, సిపిఎం నాయుడుపేట శాఖ కార్యదర్శి నందిగామ నాగరాజు, కెవిపిఎస్ మండల నాయకులు నూకల బాలరాజు, పార్టీ సభ్యులు కుమ్మరి కుంట్ల శ్రీనివాస్, సామినేని బుచ్చయ్య, తేజావత్ కౌసల్య, బానోతు కమల, ఎం.దినేష్, తదితరులు పాల్గొన్నారు.




## పట్టణ ముస్లీమ్ యూత్ కమిటి కార్యవర్గం ఎన్నిక

నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:




నేలకొండపల్లి పట్టణ ముస్లీమ్ యూత్ కమిటి కార్యవర్గంను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్లీమ్ పెద్దలు మహమ్మద్ వాజిద్ ఆధ్వర్యంలో ముస్లీమ్ యూత్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటి అధ్యక్షుడుగా షేక్.మస్తాన్, ఉపాధ్యక్షుడుగా రఫీ, కార్యదర్శిగా షేక్.ఖాదర్‌బాబా, కోశాధికారిగా షేక్.షఫీ, కమిటి సభ్యులుగా షేక్.అబ్దుల్, షేక్.ఫరీద్, షేక్.ఇమ్రాన్, షేక్.ఇర్ఫాన్ తదితరులు ఎన్నికైనారు.

## ప్రధాన రహదారి పై రాస్తారోకో,ధర్నా




నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

డిల్లి సరిహద్దులలో ఆందోళన చేస్తున్న రైతుల పై హర్యానా పోలీసులు కాల్పులు జరిపి యువ రైతు మరణానికి కారణమైన కేంద్ర బిజెపి ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గురువారం నేలకొండపల్లి లోని పిఎస్‌ఆర్ సెంటర్ నందు రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పైన ప్రధాన మంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేసారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరస్తూ వారు నినాదాలు చేసారు. పోలీసుల కాల్పులను వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు, మండల కార్యదర్శి చిర్ర బిక్షం, మండల నాయకులు దామల్ల రామదాసు, ఐఎఫ్‌టియు నాయకులు హీరాలాల్ ఆనంద్, పెద్ద వెంకన్న, రవి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ లకావత్ జన్మదిన వేడుకలు



కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను పండుగలా బుధవారం నిర్వహించారు.కామేపల్లిలో ఎల్‌హెచ్‌పిఎస్ ఏక్ మత్రో్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ....డాక్టర్ లక్ష్మీనారాయణ సామాజిక సేవలో సైతం విశేష సేవలు అందించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నేత అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు బి.నాగేంద్రబాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయ్, సంఘ జిల్లా అధ్యక్షురాలు డి. జ్యోతి పాల్గొన్నారు.

### మేడారం జాతరను రాష్ట్రపండుగగా ప్రభుత్వం గుర్తించాలి...



కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవిందాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌టీటీఎఫ్ మండల అధ్యక్షుడు మాలోత్ రమేష్ అధ్యక్షతన సంఘం క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ ఈరు నాయక్, మండల విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈరు నాయక్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలు జరగాలని, పీఆర్సీ ఫిట్మెంట్ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.అనంతరం సమ్మక్క–సారలమ్మ జాతరకు రాష్ట్ర పండుగగా గుర్తించి ఆ రోజు సెలవు ప్రకటించాలని, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు టైం స్కేల్ ఇవ్వాలని, జీవో 317 బాధ్యత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి లింగ నాయక్, జిల్లా నాయకులు సీతారాములు, దేవసింగ్, భాస్కర్, సోమ్లు, ఉపాధ్యాయులు సత్యం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ప్రారంభం కానున్న మున్సిఫ్ కోర్టు

దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం గోర్ట్ నెం. 99 అధనపు బధిలీకి సంబంధించి హైకోర్టు ఆదేశానుసారం ఇల్లందులో కొనసాగుతున్న మున్సిఫ్ కోర్టు దమ్ముకు పేటలో మార్చి మొదటి వారంలో ప్రారంభం కానుందని కొత్తగూడెం పిడిజె వసంత్ పాటిల్ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ వేణుగోపాల్ ను సంప్రదించి కోర్టు భవనం ప్రారంభోత్సవ తేదీని తెలియజేడం జరుగుతుందన్నారు.

## బొగ్గు రవాణాలో సత్తుపల్లి జేవీఆర్ ఓసి రికార్డు

సత్తుపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



బొగ్గు రవాణాలో సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు నుండి బొగ్గును రైలు ద్వారా రవాణా చేయడంలో గత రికార్డును అధిగమించి ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా రికార్డు స్థాయిని సృష్టించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 21 నాటికి రైలు మార్గం గుండా 2761 రేకుల ద్వారా బొగ్గును రవాణా చేయడం జరిగింది. 2018–2019 ఆర్థిక సంవత్సరంలో రైలు మార్గం ద్వారా 2752 రేకుల ద్వారా బొగ్గును రవాణా చేస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఇంకా 39 రోజులు మిగిలి ఉండగానే 2761 రేకుల ద్వారా బొగ్గును రవాణా చేసి గతంలో ఉన్న రికార్డులను అధిగమించి ఒక సరికొత్త రికార్డును సృష్టించి కొత్తగూడెం ఏరియా చరిత్ర సృష్టించింది. జేవీఆర్ సిహెచ్‌పి నుండి 2246 రేకులు బొగ్గు రవాణా జరగగా, ఆర్‌సి హెచ్‌పి నుండి 515 రేకులు బొగ్గు రవాణా చేయడం జరిగింది. ఇంతటి లక్ష్యాన్ని ముందుగానే సాధించినందుకు గాను ఇందులో భాగస్వులైన ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు అభినందనలు తెలియజేశారు అదే విధంగా భవిష్యత్‌లో కూడా బొగ్గును రక్షణతో కూడిన ఉత్పత్తి తీసి రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోభివృద్ధికి తోడ్పడుతూ కంపెనీ మరింత అభివృద్ధి చెందే విధంగా కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించడానికి అధికారులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు, యూనియర్ ప్రతినిధులు అందరూ సహకరించాలని ఏరియా జిఎం ఎం .షాలెం రాజు కోరుతున్నారు.

## భవిష్యత్తు బాగుండాలంటే కష్టపడి చదవాలి: హెచ్ఎం టికె. ప్రసన్నన్




తల్లాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారు బాటలాగా తీర్చిదిద్దుకోవాలనుకుంటే ఇప్పటి నుండి కష్టపడి చదవాలని యూనివర్సల్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు టికె. ప్రసన్నన్ విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక యూనివర్శల్ విద్యాలయంలో 2024 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భట్టీ విధానానికి అలవాటు పడి చదవడం ద్వారా ఆశించిన ఫలితం రావటం లేదన్నారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు భరిస్తున్న కష్టాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్, మనీషా, అరుణ, నాగమణి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించండి



కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి లచ్చయ్య కుంటలో పూడికతీత పనులను డీఆర్డీవో ఆర్.సన్యాసయ్య గురువారం పరిశీలించారు. కూలీలలో మాట్లాడారు.నర్సరీని సందర్శించి సూచనలు చేశారు.అదే విధంగా ముచ్చర్ల పంచాయితీలో జరుగుతున్న సీపీటీ పనులు పరిశీలించి కనీస వేతనం పడటానికి ఏ విధంగా చేయాలనే వివరాలను వివరించారు.ఎక్కువ మంది ఈ పనిని ఉపయోగించుకోవాలని కోరారు.ముచ్చర్ల గ్రామంలోని నర్సరీని సందర్శించి ఎండాకాలం దృష్ట్యా ప్రతి నర్సరీలో కూడా షెడ్ నెట్ ఏర్పాటు, హోం స్టేడ్ ప్లాంట్స్ కూడా గ్రామ ప్రజలకు ఇండ్లలో వేసుకునే మొక్కలు పెంచవల్సిందిగా ఇతర ప్లాంటేషన్‌కి సంబంధించి నీడ మొక్కలు,పండ్ల మొక్కలు పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ఏ.శ్రీరాణి, ఈసీ డి.వెంకటేశ్వర్లు, టీఏ దేవిడ్,పంచాయితీ సెక్రటరీ జి.నెహ్రూ, ఎఫ్ఎలు మాస్సింగ్, మంజుల, మెట్లు పాల్గొన్నారు.

# రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ప్రియాంక ఆల తెలిపారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రుణ లక్ష్యాల పురోగతిపై జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... రుణ లక్ష్యాలను పూరినత చేయాలని చెప్పారు. రుణ లక్ష్యాలకు సంబంధించిన వివరాలపై బ్యాంకర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం రూ.5599.03 కోట్ల రుణాల లక్ష్యం కాగా, అందులో ఇప్పటి వరకు రూ.4175.83 కోట్ల మంజూరు చేసినట్లు అధికారులు ఆమెకు తెలిపారు. అందులో వ్యవసాయానికి రూ.4309.54 కోట్లకు గాను రూ.1923.91 కోట్లు, స్మాల్ స్కేల్ పరిశ్రమలకు రూ.426.55 కోట్లకు గాను రూ.377.32 కోట్లు, విద్యారంగానికి రూ.202.80 కోట్లకు గాను రూ.7.45 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.586.22 కోట్లకు గాను రూ.12.26 కోట్లు, ఇతర మౌలిక వసతులకు రూ.50.02 కోట్లకు గాను రూ.91.65 కోట్లు, నాన్ ప్రియార్టీ సెక్టార్ రూ.73.82 కోట్లకు గాను ఇప్పటి వరకు మంజూరు చేయబడినదని అన్నారు. బ్యాంకర్లు వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ త్వరితగతిన లక్ష్యాలను పూరినత చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో పీడీ విద్యాచందన, ఎల్డీఎం రామిరెడ్డి, నాబార్డు డీడీఎం సుజిత్, పరిశ్ర మల శాఖ అధికారి తిరుపతయ్య, బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా నేడు పాఠశాలలకు సెలవు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలకు శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సెలవు ప్రకటి చారు. తెలంగాణ కుంభమేళా మేడా రంలో జరిగే శ్రీ సమ్మక్క సారక్క జాతరలో ముఖ్య ఘట్టమైన 23వ తేదీ శుక్రవారం సమ్మక్క సారక్క రాక ను పురస్కరించుకొని జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనే అవకాశం ఉన్నందున స్థానిక శాసనసభ్యులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తుల మేరకు శుక్రవారం జిల్లాలోని అన్ని పాఠశాలలకు స్థానిక సెలవు దినంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రకటించారు. 23వ తేదీన సెలవుకు బదులుగా వచ్చేనెల 9వ తేదీన రెండవ శనివారం పనిదినంగా ఉంటుందని చెప్పారు.



# దమ్మపేటకు కోర్టు

**జీఓ జారీ చేసిన ప్రభుత్వం**

**దమ్మపేట-ప్రభాతవార్త**

దమ్మపేటకు కోర్టుని మంజూరు చేస్తూ తెలంగాణా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఓఆర్టీ నెంబర్: 99/22.02.2024 ద్వారా రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి పేరిట ఆదేశాలు విడుదల అయ్యాయి. ఇల్లందు లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం ప్రథమ అదనపు జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్క్లాస్ న్యాయస్థానాన్ని దమ్మపేటకు బదిలీ చేసేందుకు ఈ ఉత్తర్వులను ఉద్దేశించారు. జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్క్లాస్ కోర్టుగా ఇక్కడ పరిగణిస్తారు. తక్షణం ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయని, తదనుగుణమైన ఏర్పాట్లను చేపట్టాలని "రిజిస్ట్రార్ విజిలెన్స్" హైకోర్టు వారికి ఇందులో సూచనలు ఇచ్చారు. దీంతో ఎన్నో నెలలుగా ఎదురుచూస్తున్న దమ్మపేట అశ్వారావుపేట ప్రజలకు ఊరట దక్కింది.

# సింగరేణి సంస్థలో ఖాళీల భర్తీకి యాజమాన్యం చర్యలు

**- 21న డిప్యూటీ సీఎం సమీక్ష... 22న నోటిఫికేషన్ విడుదల**

**- రంగంలోకి దిగిన సీఎండీ బలరాం నాయక్**

**- ఒక్కరోజులోనే 272 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల**

**- మార్చి 1 నుంచి 18వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** "సింగరేణి సంస్థలో ఉన్న ఖాళీల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు వేయాలని, ఈ ఏడాది వెయ్యిమందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని" అని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఈ నెల 21వ తేదీన బుధవారం సచివాలయంలో సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్లు, అధికారులతో సమీక్షించారు... ఆయన సమీక్షించిన 24 గంటల్లోనే సింగరేణి సీఎండీ బలరాం నాయక్ రంగంలోకి దిగారు. వెంటనే గురువారం నాడు తొలివిడతగా 272 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ను విడుదల చేశారు. డిప్యూటీ సీఎం చెప్పిన వెంటనే యాక్షన్లోకి దిగి ఆయా విభాగాల్లో ఉన్న ఖాళీలను గుర్తించి తొలి విడతగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి ఆలస్యం చేయకుండా, డిప్యూటీ సీఎం ఆదేశించినా ఏదో ఒక కారణం చూపకుండా, సాకులు చెప్పకుండా వెంటనే ప్లాన్ ఆఫ్ యాక్షన్ తీసుకున్న సీఎండీకి పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

**- తొలివిడతగా 272 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్...**

సింగరేణి సంస్థలో ఆయా విభాగాల్లో ఉన్న ఖాళీల భర్తీ కోసం సింగరేణి సీఎండీ బలరాం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు తొలి విడతగా 272 పోస్టులను భర్తీ చేయనున్నట్లు సింగరేణి సీఎండీ వెల్లడించారు. ఎగ్జిక్యూటివ్ క్యాడర్లో... మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) ఈ2 గ్రేడ్ - 139 పోస్టులు, మేనేజ్మెంట్ ట్రైనీ (ఎఫ్అండ్ఏ) ఈ2 గ్రేడ్లో 22 పోస్టులు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) ఈ2 గ్రేడ్ - 22 పోస్టులు, మేనేజ్మెంట్ ట్రైనీ (ఐఈ) ఈ2 గ్రేడ్ - 10 పోస్టులు జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఈ1 గ్రేడ్ - 10 పోస్టులు, మేనేజ్ మెంట్ ట్రైనీ (హైడ్రో జియాలజిస్టు) ఈ2 గ్రేడ్ -2 పోస్టులు, మేనేజ్మెంట్ ట్రైనీ (సివిల్) ఈ2 గ్రేడ్ - 18 పోస్టులు, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్ ఈ1 గ్రేడ్ - 3 పోస్టులు, జనరల్ డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ (జీడీఎంవోస్) ఈ2 గ్రేడ్ - 30 పోస్టులు, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్లో సబ్ ఓవర్సీర్ ట్రైనీ (సివిల్) ఈఅండ్ఎస్ గ్రేడ్ సీ లో - 16 పోస్టులు మొత్తం కలిపి 272 పోస్టులను భర్తీ చేయనున్నారన్నారు. మార్చి 1 నుంచి 18వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు కేవలం ఆన్లైన్లోనే దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు.

# సింగరేణి హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయలకు దరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:** సింగరేణి సంస్థ మణుగూరుఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు తాత్కాలిక ప్రాతిపదికన హిందీ ఉపాధ్యాయులుగా పనిచేయుటకు అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. భాషా ప్రావీణ్యం హిందీ విద్వాన్ ప్రచారసభలో గుర్తింపు పొందిన అర్హత కలిగి, బీఈడీలో హిందీ పాఠ్యాంశంగా కలిగినవారు అర్హులుగా పరిగణించబడతారన్నారు. ఈ అర్హతలు కలిగినవారు ఈనెల 26వతేదీ సాయంత్రం 4గంటలలోపు సింగరేణి హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలుకు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

**- అటెండర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం**

సింగరేణి సంస్థ మణుగూరుఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు తాత్కాలిక ప్రాతిపదికన మేల్ అటెండర్గా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ గురువారం తెలిపారు. పదవ తరగతి పాసై అనుభవం కలిగినవారు పూర్తి వివరాలతో ఈనెల 26వ తేదీ సాయంత్రం 4గంటలలోపు సింగరేణి హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలుకు దరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్, మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్, మణుగూరు రూరల్, సుజాతనగర్, టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364